Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...

సంపుటి : 01 సంచిక : 201 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 15-08-2025 పేజీలు :12 వెల :2/-

## ప్రకృతి ప్రకోపం..

# 46 మంది బలి



- జమ్మూకాశ్మీర్ కిష్త్వార్ జిల్లాలో కుండపోత వర్షం
- ఘటనలో 46మంది మరణించినట్లు అధికారుల నిర్ధారణ
- ప్రముఖ మచైల్ మాత యాత్ర తాత్కాలికంగా రద్దు
- రంగంలోకి దిగిన సైన్యం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

జమ్మూ:జమ్మూ కశ్మీర్‌లోని మారుమూల పర్వత పంక్తుల నడుమ గ్రామం చోసిటిలో భారీ విషాదం నెలకొంది. ఉధృత స్థాయిలో గురువా రం ఇక్కడ తీవ్రస్థాయి మేఘాపాతం (క్లౌడ్ బ రస్ట్ ) భారీ స్థాయిలో ప్రాణనష్టానికి దారితీసిం ది. గురువారం సాయంత్రానికి 46 మంది మృ త్యువాత పడ్డారు. 200 మంది వరకూ జాడతెలియకుండా పోయారు. గంటలు గడుస్తున్న కొ ద్దీ మృతుల సంఖ్య పెరుగుతూ పోవడంతో ఇక్కడి కిస్త్వాడ్ జిల్లాలోని ఈ పర్వత కుగ్రామం అతలాకుతలం అయింది. గురువారం ఇక్కడ దట్టమైన మబ్బులతో కుండపోత వర్షాలు , ఆకస్మిక వరదలతో జనం జలపోటుకు గురయ్యారు. అసలే పర్వతాలు , పై నుంచి విరామం లేకుండా పడే వానలు, తరుముకొచ్చిన వరదలతో స్థానికులు కకావికలులయ్యారు. ఈ ప్రాంతంలో మాచైల్ మాతగా పిలిచే చండీ ఆలయానికి గత నెల 25న యాత్ర ఆరంభం అయింది. ఈ గ్రామమే యాత్రకు ఆరంభ ప్రాంతం, ఈ బేస్‌క్యాంప్ చోసిటి నుంచి దాదాపు 9 కిలోమీటర్ల దూరం వరకూ 9500 అడుగుల ఎత్తైన చోట ఉండే మాతా ఆలయానికి భక్తులు, యాత్రికులు వెళ్తుంటారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఇక్కడ భారీ ఎత్తున జనం గుమికూడారు. వారిని ఆకాశం శపించిందా? అనే రీతిలో మేఘాలు వీడకుండా వర్షించాయి. దీనితో జనం దిక్కుతోచని స్థితిలో దర్మరణం చెందారు. పలు ప్రాంతాలు ఇప్పుడు శిథిలాలమయంగా మారాయి. ఆకస్మిక వరదలతో పక్కా ఇళ్లు కొట్టుకుపోయాయి. జనం ఎటు పరుగులు తీసినా ఫలితం లేకుండా పోయింది. మృతులను గుర్తించడానికి సమయం పడుతుందని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకూ కుండపోత వానతో పరిస్థితి దిగజారింది. ఆకస్మిక వరదలలో సిఐఎస్ఎఫ్‌కు చెందిన ఇద్దరు జవాన్లు మృతి చెందారు. ఈ ప్రాంతంలో జాతీయ విపత్తు నిర్వహణ, ఎస్‌డిఆర్ఎఫ్, పోలీసు,సైన్యం స్థానిక కార్యకర్తల బృందాలు పెద్ద ఎత్తున

మిగతా 2లో

**జమ్మూకాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. చోసోటి గ్రామంలో క్లౌడ్ బరస్ట్ (కుండపోత వర్షం) కారణంగా సంభవించిన జల ప్రళయంలో 46మంది మరణించారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో, అధికారులు ప్రముఖ మచైల్ మాత యాత్రను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మచైల్ మాత ఆలయానికి వెళ్లే మార్గంలో వాహనాలు ప్రయాణించడానికి వీలున్న చివరి గ్రామాల్లో చోసోటి ఒకటి కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.**

## తెలంగాణలో రాగల మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు



2లో

- తెలంగాణకు ఐదు రోజుల పాటు భారీ వర్ష సూచన
- జగిత్యాల, కరీంనగర్, మంచిర్యాల తదితర జిల్లాల్లో అతి భారీ వర్షాలు
- వరంగల్, జనగాం సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది... మూసారాంబాగ్ వంతెనపై నుంచి వరద నీరు
- భారీ వర్షాలతో నిండుకుండలా ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్
- హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తి మూసీలోకి నీటిని వదిలిన అధికారులు

## ఒక గీత.. లక్షల ప్రాణాలు.. 79 ఏళ్లయినా మానని గాయం!




- 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి సిద్ధమవుతున్న వేళ దేశ విభజనపై చర్చ
- దేశ విభజనను హింసాత్మకంగా మార్చిన రాడ్‌క్లిఫ్ సరిహద్దు రేఖ
- భారత్‌కు ఎన్నడూ రాని బ్రిటిష్ లాయర్‌తో సరిహద్దుల రూపకల్పన
- కేవలం 5 వారాల్లోనే పంజాబ్, బెంగాల్ విభజన ప్రక్రియ

## నేడే ట్రంప్, పుతిన్ భేటీ



2లో

- భారత్‌పై విధించిన సుంకాల వల్లే పుతిన్ చర్చలకు అంగీకరించారని ట్రంప్ వ్యాఖ్య
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేసేందుకే ఈ చర్య
- భారత్ ఉత్పత్తులపై 50 శాతం వరకు పెరిగిన అమెరికా టారిఫ్‌లు
- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు తక్షణ శాంతి ఒప్పందమే తన లక్ష్యమన్న ట్రంప్



2లో

## బెంగాల్ లేకుంటే ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చేదే కాదు

## ఉగ్రవాదంపై పోరాట చరిత్రలో ఆపరేషన్ సిందూర్‌కు శాశ్వత అధ్యాయం



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం టెర్రరిస్ట్ దాడికి భారతదేశం చూపిన నిర్ణయాత్మక ప్రతిస్పందనను రాష్ట్రపతి ద్రౌప ది ముర్ము గురువారం ఘనంగా కొనియాడారు. ఆపరేషన్ సిందూర్ విజయం%ొ % భారతదేశం రక్షణరంగంలో సాధిస్తున్న స్వావలంబనను ప్రతిబింబించిందని రాష్ట్రపతి అన్నారు. భారతదేశం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశప్రజల నుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. పహల్గాంలో విహారయాత్రకు వచ్చిన అమాయక టూరిస్ట్‌లను, టెర్రరిస్ట్‌లు దారుణంగా, అమానుషంగా

మిగితా 2లో

## ఒకే కాన్పులో ముగ్గురి పిల్లలకు జన్మనిచ్చిన తల్లి



**సత్యమేవ జయతే సంగారెడ్డి జిల్లా కొండాపూర్** మండల కేంద్రానికి చెందిన మాచేపల్లి సభ సమీయుద్దీన్ దంపతులకు ముగ్గురు ఆడ పిల్లలకు ఒకే కాన్పులో జన్మించినారు. గత కొన్ని రోజుల నుంచి హైద్రాబాద్ లో హైదర్ గూడ లోని ప్రైవేట్ హాస్పిటల్ ఫెర్నాండెజ్ లో చికిత్స తీసుకుంటున్నారు. ఒక్కసారిగా నిన్న రాత్రి సుమారు 10 గంటలకు ఆరోగ్యం బాగాలేనందున హైద్రాబాద్ లో నీ ఫెర్నాండెజ్ కి తరలించడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. మార్గమధ్యలో నొప్పులు బాగా వచ్చినందున సంగారెడ్డి లోని సన్ రైస్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. అప్పటికే హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న డాక్టర్ మల్లికా, డాక్టర్ క్రిష్ణ వద్ద తీసుకొని వెళ్ళారు. అప్పటికే నొప్పితో బాధపడుతున్న మహిళను పూర్తిగా పర్యవేక్షించి , కాన్పు చేయడానికి సిద్ధం అయ్యారు హుటాహుటినా అందుబాటులో ఉన్న తన సిబ్బందిని పిలిపించుకొని ఏర్పాటు చేసుకున్నారు. తమ సిబ్బందితో కలిసి సుఖాంతంగా ముగ్గురు పిల్లలకు కాన్పు చేయడం జరిగింది. తమ హాస్పిటల్ లో చూపించకున్న మానవతా దృక్పథంతో డెలివరీ చేయడానికి సిద్ధం అయ్యారు . ఈ విషయం పట్ల స్థానికంగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి సమయంలో అయినా సరే మా ఆస్పత్రి యందు అన్ని చికిత్సలు చేస్తామని ఈ సందర్భంగా సన్ రైస్ ఆసుపత్రి ఎండి స్వామి గౌడ్ తెలిపారు. తల్లి బిడ్డలు సుఖాంతంగా ప్రసవం చేసుకొని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇంకో విషయం ఏమిటంటే కాన్పు అయిన మహిళకు రెండు సంవత్సరాల కూతురు గలదు.

# ప్రకృతి ప్రకోపం..46మంది బలి

సహాయక చర్యలు చేపట్టాయి. పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలతో సహాయక చర్యలకు విఘాతం ఏర్పడుతోంది. ఈ ప్రాంతంలో పరిస్థితి గురించి తెలియగానే అధికార యంత్రాంగం తక్షణం రంగంలోకి దిగిందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. పరిస్థితిని ఆయన ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఇది అనూహ్య విషాద పరిణామం. యాత్రను వెంటనే నిలిపివేశామని ఆయన వివరించారు. వార్షికంగా ఇక్కడ ఈ శ్రావణ మాసంలోనే భక్తులు అత్యధిక సంఖ్యలో చందీ ఆలయానికి ఎంత కష్టం అయినా కొండల మీదుగా వెళ్లుతుంటారు. కొన్ని కుటుంబాలకు ఈ దేవతనే ఇలవేల్పు. ఆకస్మిక వరదలతో అనేక ఇళ్లు కొట్టుకుపోయి , పర్వతాల చరియల్లోకి చేరాయి. దాదాపు వంద మందిని సహాయక బృందాలు రక్షించాయి. ఘటనపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రగాఢ సంతాపం తెలిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి తగు సహాయక చర్యలకు ఆదేశించారు. మాజీ సిఎం గులామ్ నబీ ఆజాద్, ప్రతిపక్ష నేత సునీల్ కుమార్ శర్మ ఇతరులు సంతాపం వ్యక్తం చేశారు. ఇంతవరకూ తమకు అక్కడి ఘటనలో ఎంత మంది ప్రాణాలు పోగొట్టుకున్నారనేది స్పష్టం కావడం లేదని, అధికారులు కూడా వెంటనే ఏమీ చెప్పలేకపోతున్నారని పలు పార్టీల నేతలు తెలిపారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో, అధికారులు ప్రముఖ మచైల్ మాత యాత్రను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మచైల్ మాత ఆలయానికి వెళ్లే మార్గంలో వాహనాలు ప్రయాణించడానికి వీలున్న చివరి గ్రామాల్లో చోసోటి ఒకటి కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

వివరాల్లోకి వెళితే, పద్దార్ సబ్-డివిజన్‌లో ఉన్న ఈ గ్రామంలో ఆకస్మికంగా కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించింది. సమాచారం అందుకున్న వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా డిప్యూటీ కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ, ఎస్ఎస్పీ నరేష్ సింగ్ నేతృత్వంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలోని ఒక బృందం ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక కార్యక్రమాలను ప్రారంభించింది. సైన్యం, జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్) బృందాలు రంగంలోకి దిగి గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి.

ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణనష్టం జరగడంపై విచారం ప్రకటిస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని సివిల్ అడ్మినిస్ట్రేషన్, పోలీసు, సైనిక బలగాలను ఆదేశించినట్లు ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా... కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. కిష్త్వార్‌లోని క్లిష్ట పరిస్థితులను, సహాయక చర్యల వివరాలను ఆయనకు వివరించారు. క్షేత్రస్థాయి నుంచి సమాచారం ఆలస్యంగా అందుతోందని, అందుబాటులో ఉన్న అన్ని వనరులను సహాయక చర్యల కోసం సమీకరిస్తున్నామని ఆయన అన్నారు. మరోవైపు, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ కూడా ఈ ఘటనను ధృవీకరించారు. పరిపాలన యంత్రాంగం తక్షణమే స్పందించి సహాయక బృందాలను పంపిందని, నష్టాన్ని అంచనా వేస్తూ వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారని ఆయన వివరించారు.

## ఉగ్రవాదంపై పోరాట చరిత్రలో ఆపరేషన్ సిందూర్‌కు శాశ్వత అధ్యాయం

చంపడాన్ని రాష్ట్రపతి ఖండించారు. సరిహద్దుల వెంబడి టెర్రరిస్ట్‌ల మౌలిక స్థావరాలను ఎంపిక చేసి, ఖచ్చితంగా నేలమట్టం చేసిన భారత సైనిక దళాల వ్యూహాత్మక, సాంకేతిక సామర్థ్యాన్ని రాష్ట్రపతి ముర్ము ప్రశంచించారు. టెర్రరిజంపై ప్రపంచ పోరాటంలో ఆపరేషన్ సిందూర్ ఒక మైలురాయివంటిదని రాష్ట్రపతి అన్నారు.

టెర్రరిజంపై మానవాళి పోరులో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుందని తాను నమ్ముతున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వివరించారు. సీమాంతర ఉగ్రవాదంపై భారత వైఖరిని ప్రపంచ దేశాలకు వివరించడంలో కీలక పాత్రవహించిన బహుళ పార్టీ ఎంపీలు, ప్రతినిధులను గొప్పగా కొనియాడారు. ఇది సమిష్టి సంకల్పానికి అద్దం పట్టిందన్నారు. భారత వైఖరిని ప్రపంచం గమనించిదని రాష్ట్రపతి గుర్తు చేశారు. దేశ పౌరుల రక్షణ కోసం.. అవినీతికి తావులేని సుపరిపాలన ప్రాముఖ్యతను గురించి కూడా మాట్లాడారు. మహాత్మాగాంధీని గుర్తు చేసుకుంటూ, అవినీతి, కపటత్వానికి ప్రజాస్వామ్యంలో తావు ఉండరాదన్న మహాత్ముడి బోధనలను ఉదహరిస్తూ, గాంధీ ఆదర్శాలను గ్రహించి దేశం నుంచి అవినీతిని నిర్మించేందుకు శపథంచేయాలని దేశ పౌరులను రాష్ట్రపతి కోరారు. గత జాతీయ చేనేత దినోత్సవం వేడుకలను రాష్ట్రపతి ప్రస్తావిస్తూ, 1920వ దశకంలో స్వదేశీ ఉద్యమానని గుర్తు చేసిందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# నేడే ట్రంప్, పుతిన్ భేటీ

బెర్లిన్ : ఉక్రెయిన్ రష్యా యుద్ధాన్ని ఆపేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా అలస్కాలో శుక్రవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ చర్చలు జరపనున్నసంగతి తెలిసిందే. అయితే ఈ భేటీ ముగిసిన తరువాత ఉక్రెయిన్‌తో పుతిన్ యుద్ధాన్ని ఆపడానికి పుతిన్ అంగీకరించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని ట్రంప్ హెచ్చరించారు. ఈ ఏడాది కెన్నడీ సెంటర్ గౌరవ పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని ప్రకటించిన తరువాత ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ పై విధంగా వ్యాఖ్యానించారు. ఆ తీవ్ర పరిణామాలు ఎలా ఉంటాయో ఆయన వివరించలేదు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోపాటు ఇతర ఐరోపా నేతలతో వర్చువల్ సమావేశం తరువాత మీడియాతో ట్రంప్ మాట్లాడారు.

పుతిన్‌తో సమావేశం సవ్యంగా సాగుతుందని భావిస్తున్నానని, ఒకవేళ విఫలమైతే రష్యాపై రెండో దఫా ఆంక్షలు కూడా విధిస్తుందని హెచ్చరించారు. ఉక్రెయిన్ తరఫునా భూభాగం విషయంలోనే చర్చలుంటాయని స్పష్టం చేశారు. ఈ విషయంలో ట్రంప్ చాలా స్పష్టంగా ఉన్నారని, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మె క్రాన్ తెలిపారు. భవిష్యత్తులో త్రైపాక్షిక సమావేశం (ట్రంప్, పుతిన్, జెలెన్‌స్కీ) జరగాలని ట్రంప్ కోరుకుంటున్నారని తెలిపారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడుతూ తమ దేశంలో శాంతిస్థాపన అంశంపై ప్రపంచ నేతలు ఏకతాటిపై ఉన్నారన్నారు. పుతిన్ బుకాయింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

అలాస్కా చర్చలు విఫలమైతే, రష్యా నుంచి చమురు ఇతర ఆయుధాలు కొనుగోలు చేస్తున్న భారతదేశంపై మరిన్ని సుంకాలు, ఆంక్ష లు విధించగలమని అమెరికా ప్రకటించింది. ట్రం ప్ అడ్మినిస్ట్రేషన్ భారతదేశంపై మరో విడత సుం కాలు విధించవచ్చునని, అయితే అది ట్రంప్ %-% పుతిన్ మధ్య జరిగే సమావేశం ఫలితాన్ని బట్టి ఉంటుందని అమెరికా ట్రెజరీ శాఖ మంత్రి హెచ్చ రించారు. బుధవారం ట్రెజరీ మంత్రి స్కాట్ బెసెంట్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్ వ్యూలో అలాస్కా లో శుక్రవారం నుంచి జరిగే చర్చల్లో సానుకూల ఫలితాలు రాని పక్షంలో అమెరికా మరో మారు పలుదేశాలపై ఆంక్షలు విధించే అవకాశం ఉందని ప్రకటించారు. రష్యన్ చమురు కొనుగోలు చేస్తున్నందువల్లే భారతదేశంపై యుఎస్ ద్వితీయ సుం కాలను విధించిందని, చర్చలు సజావుగా సాగని పక్షంలో ఆంక్షలు, ద్వితీయ సుంకాలు పెరిగే అవకాశం ఉందని బెసెంట్ బ్లూమ్ బెర్గ్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలకమైన వ్యాఖ్య చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో తన భేటీకి భారత్‌పై విధించిన కఠినమైన సుంకాలే పరోక్షంగా కారణమయ్యాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో రష్యాతో జరగనున్న చర్చల వెనుక ఉన్న వ్యూహాన్ని ఆయన పరోక్షంగా వెల్లడించారు.

ఫాక్స్ న్యూస్ రేడియోకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రతి చర్యకూ ఒక ప్రభావం ఉంటుంది. రష్యా నుంచి చమురు కొనకుండా భారత్‌ను నిలువరించడంలో మా ద్వితీయ శ్రేణి సుంకాలు విజయవంతమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు. రష్యాకు రెండో అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్ దూరం కావడం వల్లే పుతిన్ చర్చలకు అంగీకరించి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. "మీ రెండో అతిపెద్ద కస్టమర్‌ను కోల్పోయి, బహుశా మొదటి కస్టమర్‌ను కూడా కోల్పోయే పరిస్థితి వస్తే, అది కచ్చితంగా ప్రభావం చూపుతుంది" అని ట్రంప్ వివరించారు. రష్యా నుంచి నిరంతరాయంగా చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా ఈ నెల ప్రారంభంలో భారత వస్తువులపై అమెరికా సుంకాలను భారీగా పెంచిన విషయం తెలిసిందే. పలు ఉత్పత్తులపై టారిఫ్‌లను 50 శాతానికి పెంచారు. ఇది అమెరికా తన వాణిజ్య భాగస్వాములపై విధించిన అత్యధిక సుంకాల్లో ఒకటి. అయితే, అమెరికా చర్యలను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ సుంకాలను "అన్యాయమైనవి, అహేతుకమైనవి"గా అభివర్ణించింది. తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేసింది.

ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపేందుకు రష్యాకు ఏమైనా ఆర్థిక ప్రోత్సాహకాలు ఇస్తారా అని అడిగిన ప్రశ్నకు, "నా వ్యూహాలను బహిరంగంగా వెల్లడించాలనుకోవడం లేదు" అని ట్రంప్ సమాధానమిచ్చారు. తన ప్రధాన లక్ష్యం తక్షణమే ఒక శాంతి ఒప్పందాన్ని కుదర్చడమేనని ఆయన పునరుద్ఘాటించారు. పుతిన్‌తో చర్చలు ఫలవంతమైతే, వెంటనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని కూడా తాము సమావేశమయ్యే ప్రదేశానికి ఆహ్వానిస్తానని ఆయన తెలిపారు. ట్రంప్, పుతిన్ మధ్య కీలక భేటీ శుక్రవారం అలాస్కాలో జరగనుంది. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాల్లో భాగంగా ఇది ఒక "పరిశీలన సమావేశం"గా ఉంటుందని ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. అయితే, ఈ శిఖరాగ్ర సమావేశం ఎలా ముగుస్తుందోనన్న అనిశ్చితితో ఐరోపా దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉక్రెయిన్‌కు ప్రతికూలమైన ఒప్పందంపై బలవంతంగా ఒత్తిడి తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయని వారు భయపడుతున్నారు.

# ఒక గీత.. లక్షల ప్రాణాలు..

# 79 ఏళ్లయినా మానని గాయం!

సిద్ధమవుతున్న తరుణంలో, దేశ చరిత్రలో చెరగని విషాదాన్ని మిగిల్చిన 1947 నాటి విభజన గాయాలు మరోసారి గుర్తుకొస్తున్నాయి. లక్షలాది మంది ప్రాణాలను బలిగొని, కోట్లాది మందిని నిరాశ్రయులను చేసిన ఆ విభజన వెనుక ఉన్నది కేవలం ఒక సరిహద్దు రేఖ. దానిపేరే రాడ్‌క్లిఫ్ లైన్. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ గీతను గీసిన వ్యక్తికి భారతదేశంతో ఎలాంటి సంబంధం లేదు. విభజన ప్రక్రియ చేపట్టడానికి ముందు ఆయనెప్పుడూ ఇక్కడికి రాలేదు.

ఐదు వారాల్లో విభజన.. హడావుడి నిర్ణయం

1947 జూన్ 3న మౌంట్‌బాటన్ విభజన ప్రణాళిక ప్రకటించాక, బ్రిటిష్ ప్రభుత్వం భారత్ నుంచి నిష్క్రమించే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో పంజాబ్, బెంగాల్ ప్రావిన్సులను విభజించి భారత్, పాకిస్థాన్ మధ్య సరిహద్దును నిర్ణయించే కీలక బాధ్యతను సిరిల్ రాడ్‌క్లిఫ్ అనే లండన్ న్యాయవాదికి అప్పగించారు. ఆయనకు ఈ పని పూర్తి చేయడానికి కేవలం ఐదు వారాల సమయం మాత్రమే ఇచ్చారు. పాతబడిన జనాభా లెక్కలు, తప్పుదారి పట్టించే నివేదికలే ఆయనకు ఆధారం. క్షేత్రస్థాయి వాస్తవాలు, విభిన్న మతాల ప్రజల మధ్య ఉన్న సామాజిక, ఆర్థిక సంబంధాలను ఆయన ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదు. రాడ్‌క్లిఫ్ హడావుడిగా గీసిన ఈ సరిహద్దు రేఖ ఇరు దేశాల ప్రజల జీవితాల్లో పెను విషాదాన్ని నింపింది. ముఖ్యంగా పంజాబ్‌లోని సిక్కు సమాజం రెండుగా చీలిపోయింది. ముస్లింలు అధికంగా ఉన్న గురుదాస్‌పూర్ జిల్లాను భారత్‌కు కేటాయించడం పాకిస్థాన్‌కు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. స్వాతంత్ర్యం వచ్చిన రెండు రోజుల తర్వాత ఈ విభజన రేఖను అధికారికంగా ప్రకటించడం గందరగోళాన్ని మరింత పెంచింది. దీని పర్యవసానంగా చరిత్రలో కనీవినీ ఎరుగని హింస చెలరేగింది. శరణార్థులతో బయలుదేరిన రైళ్లు సరిహద్దులు దాటేసరికి శవాల దిబ్బలుగా మారాయి. ఈ ఘోరకలిలో మృతుల సంఖ్య అధికారికంగా 2 లక్షల నుంచి 20 లక్షల వరకు ఉంటుందని అంచనా. సుమారు కోటి మందికి పైగా ప్రజలు తమ ఇళ్లు, ఆస్తులను వదిలి నిరాశ్రయులయ్యారు. ఇది 20వ శతాబ్దంలోనే అతిపెద్ద వలసగా నిలిచిపోయింది.

ఈ విభజన ప్రక్రియ సృష్టించిన అతిపెద్ద, సుదీర్ఘ వివాదం జమ్మూ కశ్మీర్. ముస్లిం జనాభా అధికంగా ఉన్న ఈ సంస్థానం మొదట స్వతంత్రంగా ఉన్నప్పటికీ, పాకిస్థాన్ గిరిజనుల దాడితో అక్కడి హిందూ రాజు భారత్‌లో విలీనం కావాలని నిర్ణయించుకున్నారు. ఇది భారత్, పాకిస్థాన్ మధ్య తొలి యుద్ధానికి దారితీసి, నేటికీ ఇరు దేశాల మధ్య అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా మిగిలిపోయింది. 79 ఏళ్లు గడిచినా, రాడ్‌క్లిఫ్ గీసిన గీత ఇరు దేశాల మధ్య వైరాన్ని రగిలిస్తూనే ఉంది. సిరిల్ రాడ్‌క్లిఫ్ తనకు అప్పగించిన పని పూర్తిచేశారు కానీ, ఆ గీత వెంబడి నివసిస్తున్న ప్రజలు మాత్రం తరతరాలుగా దాని మూల్యాన్ని చెల్లిస్తూనే ఉన్నారు.

# సిందూర్ హీరోలకు శాల్యూట్

**%36మంది వాయుసేన అధికారులకు**

**పతకాలు తొమ్మండుగురికి వీర్ చక్ర**

**పురస్కారం ఒకరికి శౌర్య చక్ర**

**26మందికి విశిష్ట సేవా అవార్డులు**

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న 36 మంది గగనతల యుద్ధ వీరులకు అత్యుత్తమ శౌర్యపతాకాలు ప్రకటించారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో వీరికి శౌర్య పతాకాలను ఎర్రకోట వద్ద జరిగే కార్యక్రమంలో ప్రదానం చేస్తారు. ఈ మేరకు గురువారం రాత్రి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తరఫున అధికారిక ప్రకటన వెలువడింది. వీర్‌చక్ర పతకాలు పొందే తొమ్మండుగురులో యుద్ధ విమానాల పైలట్లు కూ డా ఉన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ జరిగింది. ఈ సైనిక కార్యాచరణలో మన వాయుసేన కీలకపాత్ర పోషించింది. పాకిస్థాన్ మారుమూల ప్రాంతాలు మురిద్కే, బహావల్‌పూర్‌ల్లో ఉన్న ఉగ్రశిబిరాలను నేలమట్టంచేసి, అపారనష్టం కల్గించి మన యుద్ధ విమానాలు సు రక్షితంగా తిరిగి వచ్చిన పందర్భంలో తమ శక్తియుక్తులను ప్రదర్శించిన యుద్ధ వీరులను ఇప్పు డు జాతి సత్కరిస్తోంది. వీర్ చక్ర మన దేశ శౌర్య పతకాలలో మూడో అత్యున్నత స్థాయి పతకంగా ఉంది. వాయుసేనకు చెందిన తొమ్మండుగురు ఈ శౌర్య పతకాలు పొందుతారు. వాయుసేనకు చెం దిన తొమ్మండుగురికి వీర్‌చక్ర, ఒక్కరికి శౌర్య చక్ర, 26 మంది వాయుసేన విశిష్ట పతకాలు ప్రకటించారు. వీర్ చక్ర అవార్డుల విజేతలు వీరే: గ్రూప్ క్యాప్టెన్ ఆర్ఎస్ సిదూ మనీష్ అరోరా, అనిమేష్ పత్ని, కుమార్ కర్లా, వింగ్ కమాండర్ జాయ్ చంద్ర, స్కాడ్రన్ లీడర్స్ సార్థక్ కుమార్, సిద్ధాంత్ సింగ్, రిజ్వాన్ మాలిక్, ఫ్లైయిట్ లెఫ్టినెంట్ ఎఎస్ ఠాకూర్ ఉన్నారు.

## బెంగాల్ లేకుంటే ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చేదే కాదు

%ఒకవేళ పశ్చిమ బెంగాల్ లేకుంటే భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చేదే కాదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. రవీంద్రనాథ్ టాగోర్, సుభాష్ చంద్రబోస్ వంటి ప్రముఖులు భారత దేశానికి ఓ దశాదిశా నిర్దేశం చేశారన్నారు. వారంతా బెంగాల్‌లోనే పుట్టారన్నారు. ఆమె 'కన్యాశ్రీ' 12వ వార్షికోత్సవం వేడుకలో ప్రసంగిస్తూ దేశ భిన్నత్వంలో ఏకత్వంకు బెంగాల్ ఓ ఆశాకిరణమైందన్నారు. 'బెంగాల్ లేకుంటే ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చేది కాదు. బెంగాల్ నేలపైన రవీంద్రనాథ్ టాగోర్, నజ్రుల్ ఇస్లాం, సుభాష్ చంద్ర బోస్ వంటి ప్రముఖులు జన్మించారు. జాతీయ గీతం, 'జై హింద్' నినాదాన్ని అందించిందే బెంగాలీలు' అన్నారు.

బిజెపి పాలిత రాష్ట్రాలలో బెంగాలీ మాట్లాడే వలస కార్మికులపై 'భాషా ఉగ్రవాదం' దాడులు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్(టిఎంసి) 'బెంగాలీ అస్మిత(గౌరవం)' కాపాడే ప్రచారంలో ముందుంది అన్నారు. 'స్వాతంత్ర్య దినోత్సవం నాడు సంకుచిత భావాలు వీడండి. భిన్నత్వంలో ఏకత్వం, సామరస్యానికి బెంగాల్ నిలబడుతుంది. మనం ఐక్యంగా ఉంటేనే జాతి బలంగా ఉంటుంది' అన్నారు. 'ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృ భాషని మరచిపోరాదు. కన్యాశ్రీ పథకం కింద 93 లక్షల మంది ప్రయోజనం పొందారు. ఈ పథకం బాల్య వివాహాలను నిరోధిస్తుంది. వచ్చే ఏడాది ఈ పథకం కోటి దాటుతుంది. కన్యాశ్రీ పథకం ద్వారా బడులు మానేసేవారి సంఖ్య గణనీయంగా తగ్గింది' అన్నారు.

## పెద్దమ్మ గుడి కూల్చివేతపై ప్రభుత్వాన్ని నివేదిక కోరిన హైకోర్టు

%బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని పెద్దమ్మ గుడి కూల్చివేతపై గురువారం హైకోర్టు ప్రభుత్వాన్ని నివేదిక కోరింది. విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాని ఆదేశించింది. పెద్దమ్మ గుడి కూల్చివేతపై లంచ్ మోషన్ పిటిషన్ నమోదైంది. అక్రమంగా కూల్చిన ఆలయాన్ని తక్షణమే నిర్మిచాలని పల్లె వినోద్ కుమార్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం విగ్రహాన్ని భద్రపరిచి కూల్చివేతలకు గల ఆధారాలను సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 18వ తేదీకు వాయిదా వేసింది. కాగా, పెద్దమ్మ గుడి కూల్చివేతపై కొద్ది రోజులుగా వివాదం జరుగుతోంది. కూల్చివేతకు నిరసనగా హిందూ సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు.

## నిందితుడికి ఉరిశిక్ష

**బాలికపై హత్యాచారం కేసులో నల్గొండ కోర్టు**

**సంచలన తీర్పు రూ.లక్ష10వేల జరిమానా**

**బాధిత కుటుంబానికి రూ.10లక్షల పరిహారం**

**2013 ఏప్రిల్ ఘటనపై 12ఏళ్ల తరువాత న్యాయం**

బాలికపై అ త్యాచారం, హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష వి ధిస్తూ తీర్పు నల్గొండ కోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తెలిపిన వివరాల ప్రకారం..నల్లగొండ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2013 ఏప్రిల్ 28న 11 ఏళ్ల బాలికపై మన్యం చె ల్కలోని హైదర్ ఖాన్‌గూడలో మహమ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. అనంతరం చున్నీతో బాలిక కు ఉరి వేసి చంపి మురుగు కాలవలో పడేశాడు. ఈ కేసులో నిందితుడిపై మృతురాలి తండ్రి ఫిర్యా దు మేరకు నల్లగొండ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో పో క్సోచట్టం 2012లోని సెక్షన్ 6 కింద కేసు నమో దు చేశారు. పూర్తి దర్యాప్తు చేసి అనంతరం కోర్టు లో ఛార్జిషీట్ దాఖలు చేయగా, గురువారం అడిషనల్ జడ్జి కమ్ ఎస్‌సి, ఎస్‌టి కోర్టు అత్యాచారం పోక్సో కేసులో నిందితునికి దోషిగా నిర్ధారించి, తీర్పులో భాగంగా మర్డర్ కేసులో మరణశిక్ష (డబుల్ డెత్ పెనాల్టీ ) రూ.1,10,000 జరిమానా వి ధించింది. అంతేకాకుండా బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. ఈ సం దర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ.. ఇలాంటి పో క్సో కేసులలో ప్రభుత్వమే పరిహారం చెల్లిస్తుందని తెలిపారు. ఈ కేసులో సరైన సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసి, నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ విజ య కుమార్ (డిఎస్‌పి), ప్రాసెక్యూషన్‌కు సహకరించిన నల్గొండ డిఎస్‌పి శివరాం రెడ్డి, 1 టౌన్ పిఎస్, సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్‌ఐ గుత్తా వెంకట్ రె డ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కందుగుల శ్రీవాణి, దా మోదరం శ్రీవాణి, వేముల రంజిత్ కుమార్ సిడిఓ వెంకటేశ్వర్లు, రాంబాబు లైజన్ అధికారులు, నరేందర్, మల్లికార్జున్ ను ఎస్‌పి తన పో లీసు కార్యాలయంలో అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా నిందితుని కి మరణ శిక్ష పడే విధంగా కృషి చేసి న పోలీసు అధికారులకు, పబ్లిక్ ప్రాసెక్యూటర్లకు మృతురాలి కు టుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ పోలీసు వ్యవస్థ న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం, విశ్వా సం ఈ తీర్పుతో కలిగిందని హర్షం వ్యక్తం చేశా రు. తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని అ న్నారు. ఎలాంటి కేసులో అయినా సాక్షులను భ యపెట్టడం గాని, తప్పుదోవ పట్టించడం గాని, రా జీ పడాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని హితవు పలికారు. అలాంటి వారిపై చర్యలు తప్పవని ఎస్‌పి హెచ్చరించారు.

## తెలంగాణలో రాగల మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాగల ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రేపటి నుంచి మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రేపు జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో... ఎల్లుండి ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లో, ఆ తర్వాత రోజు ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్, జగిత్యాల, జనగాం, కరీంనగర్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉధృతంగా

హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాల కారణంగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలకు వరద నీరు చేరుతుండటంతో అవి నిండుకుండలా మారాయి. దీంతో జలమండలి అధికారులు హిమయత్ సాగర్ గేట్లను ఎత్తి మూసీ నదిలోకి వరద నీటిని విడుదల చేశారు. బాపుఘాట్, జియాగూడ, పురానాపూల్, నయాపూల్, ఛాదర్‌ఘాట్, మూసారాంబాగ్ వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జియాగూడ, పురానాపూల్ వద్ద పరివాహక ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. జియాగూడ బైపాస్‌లోకి వరద నీరు చేరడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలెవరూ వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. మూసీ నదిని ఆనుకొని ఉన్న పలు ఆలయాలు, శ్మశాన వాటికల్లోకి వరద నీరు చేరింది. ఛాదర్‌ఘాట్ వద్ద చిన్న వంతెనను తాకుతూ మూసీ నది ప్రవహిస్తోంది. మూసారాంబాగ్ వద్ద వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో రెండు రోజుల నుంచి రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు.

## సింధు జలాల ఒప్పందంపై కీలక ప్రకటన.. కోర్టు తీర్పు చెల్లదన్న భారత్

సింధు జలాల ఒప్పందం విషయంలో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ న్యాయస్థానం వెలువరించిన తీర్పును భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ తీర్పునకు ఎటువంటి చట్టబద్ధత లేదని, దానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం తమకు లేదని గురువారం స్పష్టం చేసింది. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్నందున సింధు జలాల ఒప్పందాన్ని ఇప్పటికే తాత్కాలికంగా నిలిపివేసినట్లు భారత ప్రభుత్వం పునరుద్ఘాటించింది. ఈ విషయంపై న్యూఢిల్లీలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు. హేగ్ కేంద్రంగా పనిచేస్తున్న మధ్యవర్తిత్వ న్యాయస్థానం ఏర్పాటును, దాని చట్టబద్ధతను భారత్ ఎప్పుడూ గుర్తించలేదని ఆయన తేల్చిచెప్పారు. "ఆ కోర్టు ఇచ్చిన తీర్పులకు అధికార పరిధి లేదు, చట్టపరమైన విలువ లేదు. జలాల వినియోగంపై మా హక్కులను ఆ తీర్పులు ఏమాత్రం ప్రభావితం చేయలేవు. ఈ విషయంలో పాకిస్థాన్ తప్పుదోవ పట్టించేలా చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం" అని జైస్వాల్ అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని కిషన్‌గంగ, రాట్లే జల విద్యుత్ ప్రాజెక్టులపై ఈ కోర్టు జూన్‌లో ఒక అనుబంధ తీర్పు ఇచ్చింది. అయితే, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రతిస్పందనగానే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ సార్వభౌమ నిర్ణయం తీసుకున్నట్లు భారత్ వివరించింది. ఒప్పందం అమలులో లేనప్పుడు, దాని కింద వచ్చే బాధ్యతలను పాటించాల్సిన అవసరం లేదని, అక్రమంగా ఏర్పడిన మధ్యవర్తిత్వ కోర్టుకు తమ దేశ సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించే హక్కు లేదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అంతర్జాతీయ వేదికలను తప్పుదోవ పట్టించడం పాకిస్థాన్‌కు అలవాటుగా మారిందని, ఉగ్రవాదానికి కేంద్రంగా ఉన్న తన పాత్ర నుంచి ప్రపంచ దృష్టిని మళ్లించేందుకే పాక్ ఇలాంటి కల్పిత మధ్యవర్తిత్వ నాటకాలకు పాల్పడుతోందని భారత్ ఆరోపించింది.

## భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రాజెక్టులు, వాగు వంతెనలను పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి.. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎస్ పి నారాయణ రెడ్డి....



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున నీటి ప్రాజెక్టులు, వాగులు వత్తెనలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.

జిల్లాలో భారీగా కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డితో కలిసి జిల్లాలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాగసముందర్ వద్ద కోట్ పల్లి ప్రాజెక్టును కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో మూడు రోజుల పాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. వరదలు వచ్చే ప్రాంతాల్లో ఎలాంటి నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు..

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్..




సత్యమేవ జయతే – కాగజ్‌నగర్ కాగజ్‌నగర్ : దిండా పోడు రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి తరలిస్తుండగా బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నాయకులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కాగజ్‌నగర్ నుంచి సిర్పూర్ టీకి తరలించారు. అక్కడి నుంచి కౌటాలకు తరలిస్తుండగా పోలీసుల వాహనాన్ని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నారు. అడ్డుకున్న నాయకులను పక్కకు చేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కౌటల వైపు తీసుకెళ్లినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## సాత్నాల ప్రాజెక్ట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ అఖిల్ మహాజన్

### అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు



సత్యమేవ జయతే- అదిలాబాద్అదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం రోజున సాత్నాల ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించారు. ప్రాజెక్టులో నీటిమట్టాన్ని స్వయంగా పరిశీలించి, ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని , భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా కలెక్టర్ ఎస్పీ మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారి విఠల్, ఏ ఈ లు, తదితరులు ఉన్నారు.

## 108 ప్రభుత్వ అంబులెన్స్ లో మహిళ ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



సత్యమేవ జయతే –హత్నూరసంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన బేగారిసుజాత 26 సంవత్సరాలు భర్త బ్యాగరి నాగరాజు గురువారం ఏడు గంటల 28 నిమిషాలకు సుజాతకు పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు ఆ సమయంలో ఆ సమయంలో కంది అంబులెన్స్ లో ఉన్న 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చిరంజీవి పైలెట్ రంజిత్ వీళ్ళు తక్షణమే స్పందించి అక్కడికి చేరుకొని సుజాతను కుటుంబ సభ్యులను అంబులెన్స్ లోకి తీసుకొని ఆసుపత్రికి తరలించే మార్గమధ్యంలో సుజాతకు తీవ్రమైన పురిటి నొప్పులు ఎక్కువ రావడంతో అరబిందో కంపెనీ దగ్గర 108 అంబులెన్స్ లోనే ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చారు తల్లి మరియు బిడ్డ క్షేమంగా ఉన్నారు తల్లికి మరియు బిడ్డకు అంబులెన్స్ లో వైద్యం చేసుకుంటూ వీరిని సంగారెడ్డి మాతా శిశు సంరక్షణ కేంద్రం కు తరలించారు ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు 108 సిబ్బంది ఈఎంటి చిరంజీవికి పైలట్ రంజిత్ కు కృతజ్ఞతలు తెలిపారు

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం






**- సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీ విక్రమ్**

సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామ పోడు రైతుల అక్రమ అరెస్టులను అడ్డుకున్న బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు విక్రమ్ పేర్కొన్నారు.పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ రోడ్డెక్కిన రైతన్నలకు మద్దతు తెలపడమే బిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పా? రైతుల చేతులకు బేడీలు వేయడం, అక్రమంగా అరెస్టులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా? కౌటాలా పోలీసు స్టేషన్‌లో నిర్బంధించిన ప్రవీణ్ కుమార్ సహా బిఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని విక్రమ్ పేర్కొన్నారు.

# ఆరోగ్య మంత్రి చెప్పినా వైద్యులు సమయపాలన పాటించారా..!

### బిజెపి జిల్లా నాయకులు కే బ్రహ్మం

సత్యమేవ జయతే – అల్లాదుర్గం: అల్లాదుర్గం: ఆరోగ్యశాఖ మంత్రి చెప్పిన వైద్యులు సమయపాల పాటించడం లేదని , డాక్టర్లు ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉండడం లేదని జిల్లా బిజెపి నాయకులు కే బ్రహ్మం అన్నారు. శుక్రవారం అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్యం కోసం అధిక సంఖ్యలో పేషెంట్లు వస్తున్న , మెడికల్ ఆఫీసర్ సమయపాలన పాటించడం లేదని రోగులు చెబుతున్నారని, మంత్రి నియోజకవర్గం లో డాక్టర్ రోగులకు అందుబాటులో లేకపోవడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులు ను వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడగ్గా , డాక్టర్ కోసం నిరీక్షిస్తున్న సమయానికి రావడం లేదని, సరైన చికిత్స జరగడం లేదని, వైద్య సిబ్బంది టాబ్లెట్లు ఇచ్చి పంపుతున్నారని, పేషెంట్లు చెప్పడంతో, మెదక్ డిఎంహెచ్ఓకు ఫోన్ చేసి డాక్టర్ ఉదయం 9 గంటల కు విధులకు హాజరు కావలసి ఉండగా 11 గంటల వరకు రావడం లేదని రోగుల బాధలను జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, ఆస్పత్రి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు.



24 గంటల ఆసుపత్రి మారుస్తామని ఆరోగ్య మంత్రి చెప్పి ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు దీనిపై ఎలాంటి కార్యచరణ జరగకపోవడం విచారకరమని, నియోజకవర్గ, మండల ప్రజల కోసం మంత్రిగారు వెంటనే ఏ ఆసుపత్రిని 24 గంటల ఆస్పత్రిగా మార్చాలని పేర్కొన్నారు. అలాగే అల్లాదుర్గం మండలం లో ఎన్నో సమస్యలు ఉన్నాయని మండలాన్ని అభివృద్ధి చేసేలా మంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్రవ్యాప్తంగా మరో రెండు రోజులు భారీ వర్షాలు

## రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్.





..సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, (సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో మంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్పత్తలు తీసుకోవాలన్నారు.

గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు.

సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతేక్ జైన్ , జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి కోడంగల్ నుండి పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయని, ఎక్కడ ఎలాంటి సమస్య జరుగలేదని, పరిగి, కోడంగల్ ,వికారాబాద్ , తాండూర్ నియోజక వర్గంల లో లోత్తట్టు ప్రాంతాలలో పట్టిష్ట చర్యలు చేపడుతున్నట్లు , అనంతగిరి ప్రాంతాన్ని ముసివేస్తున్నట్లు, బోటింగ్, ట్రెక్కింగ్ ఉండదని , పర్యాటకులు ఎవ్వరు కూడా అనంతగిరికి రాకుడదని సూచించామని మంత్రులు, సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 48 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్ ,ఆర్డీఓ వాసు చంద్ర ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు వినతి



సత్యమేవ జయతే – మంచిర్యాల మంచిర్యాల : వర్షం వస్తే జలమయం అవుతున్న బోయపల్లి ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్‌కు గురువారం వేరువేరుగా స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వర్షాలు కురిసినప్పుడు వరద నీరు ఇండ్లలోకి చేరి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో ఈ ప్రాంతంలో ఉన్న ఒర్రెను భూమి యజమానులు పూడ్చేశారని అన్నారు. పచ్చిమం వైపున్న కాలువ తిరిగి నిర్మించాలని కోరారు.

వర్షపు నీరు, వరద నీరు, మురుగు కాలువల నీరు జాతీయ రహదారి అధికారుల తప్పిదం వల్ల ఎస్సీ కాలనీ జలమయం అవుతున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ జలమయం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ సార్ గారినీ అక్రమంగా అరెస్టు చేయడాని తీవ్రంగా ఖండిస్తున్న.

**- భూక్య జంపన్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు.**

**- పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచినందుకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ గారి నీ సహా ఇతర నాయకులను**

**- అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గం జిల్లా నాయకులు భూక్య జంపన్న**



సత్యమేవ జయతే – ములుగు ములుగు : పోడు భూములకు పట్టాలు ఇస్తామని మీ మ్యానిఫెస్ట్ లో చెప్పి రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ.
రైతుల చేతులకు బేడీలు వేయడం, అక్రమంగా అరెస్టులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా..
రైతుల చేతులకు సంకెళ్లు వేసి, వారి పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా నిర్భందించడం రేవంత్ ప్రభుత్వ గుండాగిరికి నిదర్శనం.
పోడు రైతులను వేధించడం ఆపి, వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలి. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తో సహా బీఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలి.
ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉంది.

## స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు.

**మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**



సత్యమేవ జయతే- మెదక్మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఉండెందుకు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా తనిఖీలు చేపట్టారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటళ్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్స్, బస్సులు, వ్యాపార సముదాయాలు, బ్యాంకులలో డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ తో పోలీసు బలగాలు తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ తనిఖీలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవడానికి ప్రతి ఒక్కరు సహకరించగలరని సూచించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు....

## లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి.. వికారాబాద్ జిల్లాలోని లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు.
గురువారం వికారాబాద్ మండలం లో గోధుమ గూడ గ్రామాన్ని పరిశీలించి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర మైతే తప్ప బైటకు రాకూడదని, చెరువులు, కాలువల దగ్గరకు గ్రామస్తులు చేపలు పట్టడానికి వెళ్ళరాదని, ప్రజలు జాగ్రత్త వహించాలని తెలిపారు. రైల్వే బ్రిడ్జి దగ్గర నీటి ప్రవాహం తగ్గే వరకు వాహనాల రాకపోకలను నిలిపి వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వాతావరణ శాఖ జిల్లా ను రెడ్ అలర్ట్ గా నిర్ణహించినందున ప్రజలు అందరు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఎం పి డి ఓ వినయ్ కుమార్, ఎం పి ఓ దయానంద్, తదితరులు ఉన్నారు..

# పోడు రైతుల అరెస్ట్ పిరికిపంద చర్య.. కాంగ్రెస్ సర్కార్‌పై ఆర్ఎస్



సత్యమేవ జయతే - కాగజ్‌నగర్
కాగజ్‌నగర్ : తమ పోడు భూములకు పట్టాలిచ్చి, అటవీ అధికారుల దౌర్జన్యాల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడానికి దిందా గ్రామం నుండి హైదరాబాద్‌కు 400 కిలోమీటర్ల పాదయాత్రగా వెళ్తున్న పోడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం పిరికిచర్య అని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.
రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటన్నారు. ముఖ్యమంత్రి బాధలు వినాల్సింది పోయి, న్యాయం చేయకుండా పోలీసులచే అరెస్టు చేయడం దారుణమన్నారు. రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. లగచర్లలో,గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిందా రైతులను అరెస్ట్ చేసిందని ధ్వజమెత్తారు.
గతంలో కేసీఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని, రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మరణించారని గుర్తు చేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ,రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని ఆర్ఎస్పీ వాపోయారు.
బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, దిందా గ్రామ బిసిలు భూముల గురించి అడిగితే మాత్రం అరెస్ట్ చేయడం, బిసిలకు మోసం చేయడం కాదా అని నిలదీశారు. రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి నిరసన, ధర్నాలు చేయలేదని శాంతియుతంగా వారి సమస్యల కోసం పాదయాత్ర చేస్తే అరెస్ట్ చేయడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులను విడుదల చేయాలని, వారికి పోడు భూములపై హక్కులు కల్పించి న్యాయం చేయాలన్నారు. రైతులను ఇబ్బంది పెడుతున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల వెంట బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ సర్వే : బీఆర్ఎస్ కే ఆధిక్యం.. రేవంత్ ను మించిన కేసీఆర్ పాపులారిటీ..!!

సత్యమేవ జయతే- జూబ్లీహిల్స్
తెలంగాణ రాజకీయాలను మరోసారి వేడెక్కించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన ఈ స్థానాన్ని దక్కించుకోవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి.
ఈ నేపథ్యంలో 'మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్' సంస్థ నిర్వహించిన సర్వే సంచలన విషయాలను బయటపెట్టింది.

**సర్వే ఫలితాల సారాంశం**

సర్వే ప్రకారం, బీఆర్ఎస్‌కి 44.91% మద్దతు లభించగా, కాంగ్రెస్‌కి 37.33% మద్దతు లభించింది. బీజేపీ కేవలం 0.55% ఓట్లతో వెనుకబడింది. ఇంకా 13.02% మంది ఓటర్లు తమ అభిప్రాయాన్ని వెల్లడించలేదు. ఈ ఫలితాలు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్రమైన పోటీని సూచిస్తున్నాయి. అయితే అంతిమంగా బీఆర్ఎస్ కే ఆధిక్యం లభించింది.

**–రేవంత్ రెడ్డి పాలనపై అసంతృప్తి**

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి ఉన్నట్లు సర్వే వెల్లడించింది. కేవలం 28.40% మంది మాత్రమే ఆయన పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీల అమలులో జాప్యం, జూబ్లీహిల్స్‌లో నెలకొన్న తాగునీరు, విద్యుత్ కోతలు, రోడ్ల సమస్యలు వంటి స్థానిక సమస్యలు ప్రజల అసంతృప్తికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

**-కేసీఆర్ వర్సెస్ రేవంత్: ఎవరి పాలన బెటర్?**

ఏ ముఖ్యమంత్రి పాలన బాగుందని అడిగిన ప్రశ్నకు..





ఎక్కువ మంది ప్రజలు కేసీఆర్‌కి మద్దతు పలికారు. ఏకంగా 55.68% మంది కేసీఆర్ పాలన బాగుందని చెప్పగా, రేవంత్ రెడ్డికి కేవలం 28.40% మద్దతు మాత్రమే లభించింది. రైతు బంధు, దళిత బంధు, 24 గంటల విద్యుత్ వంటి గత ప్రభుత్వ పథకాలు కేసీఆర్‌కు బలమైన ప్రజాదరణను కల్పించాయి.

**అభ్యర్థులపై ప్రజల అభిప్రాయం**

బీఆర్ఎస్ తరపున పోటీ చేయనున్న దివంగత ఎమ్మెల్యే భార్య మాగంటి సునీతమ్మకు ప్రజల మద్దతు గణనీయంగా ఉంది. ఆమెకు 46.60% మద్దతు లభించింది. సానుభూతి, స్థానికంగా ఆమె కుటుంబానికి ఉన్న పట్టు ఇందుకు కారణాలు.
కాంగ్రెస్ తరపున మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు 22.72% మద్దతు, మరో అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 15.90% మద్దతు ఉన్నట్లు సర్వేలో తేలింది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 4.54% మద్దతు లభించింది.
ఈ సర్వే ఫలితాలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీని సూచిస్తున్నాయి. కానీ బీఆర్ఎస్ కే స్వల్ప ఆధిక్యం కనిపిస్తోంది. ఈ ఎన్నికల ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశం ఉంది.

# పంటలకు సరిపడా యూరియా అందక అవస్థలు..



## - క్యూ లైన్లో పాసు బుక్కులు పెట్టి నిరీక్షణ



సత్యమేవ జయతే - కోరుట్ల
కోరుట్ల : రైతన్నకు యూరియా కోసం పడిగాపులు తప్పడం లేదు. పంటలకు సరిపడా యూరియా అందకా అవస్థలు పడుతున్నారు. అనుకున్న సమయానికి యూరియా దొరక్క ప్రైవేట్లో అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి యూరియా కొనుగోలు చేసి పంటలు కాపాడుకుంటున్నారు. కోరుట్ల మండలంలోని అయిలాపూర్, మోహన్రావు పేట గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం రైతులకు యూరియాను అందజేశారు. అయిలాపూర్లో యూరియా కోసం రైతులు ఉదయం నుంచి పడిగాపులు పడ్డారు.
తీరా ఉదయం 11 గంటలకు పీఏసీఎస్ గోదాం తెరిచిన అధికారులు ముందుగా రైతుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేసుకున్నారు. అప్పటికే రైతులు తమకు యూరియా దొరకదేమోనని ఎగబడ్డారు. ఎకరాకు ఒక బస్తా చొప్పున మాత్రమే అందిస్తున్నట్లు రైతులు వాపోయారు.
అయిలాపూర్ సహకార సంఘానికి 900 యూరియా బస్తాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అందరికి యూరియా పంపిణీ చేస్తామని ఆందోళన చెందవద్దని వారించారు.
చిన్నమెట్పల్లి సహకార సంఘం అనుబంధ గ్రామం మోహన్రావుపేటలో రైతులు యూరియా వచ్చిందని తెలిసి తమ పాస్ బుక్కులు, ఆధార్ కార్డులను లైన్లో ఉంచారు. చాలీచాలనీ యూరియా అందిస్తున్నారని మండి పడ్డారు. 'మోహన్రావు పేట గ్రామ రైతులకు 340 బస్తాల యూరియా సరఫరా కాగా పేర్లు ఆన్లైన్లో నమోదు చేసి వరుస క్రమంలో యూరియాను పంపిణీ చేశారు.
- లైన్లో ఉన్నోళ్లకు యూరియా ఇస్తలేరు.. : వల్లపు శంకర్, రైతు, తిమ్మాయిపల్లి
ఉదయం నుంచి లైన్లో ఉన్న రైతులకు యూరియా ఇస్తలేరు. యూరియా లోడ్ రాగానే కొంతమంది రైతులు తమ పలుకుబడితో 10 బస్తాల వరకు యూరియాను తీసుకుపోతున్నారు. నేను మొక్కజొన్న పంట, వరి వేశాను. ఇచ్చిన రెండు బస్తాల యూరియా మక్క పంటకే సరిపోయింది. ఇప్పటి వరకు వరికి యూరియా చల్లలేదు. పంట కాపాడుకోవడానికి ఏం చేయాలో తెలుస్తలేదు. అధికారులు వరుస క్రమంలో ప్రతి రైతుకు యూరియా బస్తాలు అందేలా చర్యలు తీసుకోవాలి.

## ముస్లిం యువతులను పెళ్లి చేసుకుంటే రూ.5లక్షలు ఇస్తానని బీజేపీ ఎమ్మెల్యే.. - కేసు నమోదు చేసిన పోలీసులు..!

సత్యమేవ జయతే - కర్ణాటక కర్ణాటక : కర్నాటక బీజేపీ ఎమ్మెల్యే బసంగౌడ పాటిల్ యత్నాల్ చిక్కుల్లో పడ్డారు. మత సామరస్యం దెబ్బతీసే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ఆయనపై కేసు నమోదైంది. ముస్లిం యువతులను పెళ్లి చేసుకునే హిందూ యువతులకు రూ.5లక్షల ఇస్తానంటూ ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై కలబురగి రోజా పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఖిద్మత్-ఎ-మిల్లత్ కమిటీ అధ్యక్షుడు జునైద్ ఖురేషి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే హిందూ యువకులను రెచ్చగొడుతూ ఓ వర్గం సమాజాన్ని లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు.
భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్లు 196, 299, 353(1)(%ఏ%), 353(2) కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఖురేషి ఈ నెల 12న రాత్రి 10.30 గంటల ప్రాంతంలో పోలీస్‌కు ఫిర్యాదును పోలీసులకు అందజేశారు. యత్నాల్ కొన్ని సంవత్సరాలుగా సమాజాలను విభజించడం, ఓ నిర్దిష్ట సమూహాన్ని వేరు చేయడం, శాంతిని దెబ్బతీసే లక్ష్యంతో పదే పదే ప్రసంగాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆగస్టు 11న కొప్పల్‌లో ఎమ్మెల్యే చేసిన ప్రసంగాన్ని ఫిర్యాదులో ప్రస్తావించారు. ముస్లిం యువతులను వివాహం చేసుకునే యువకులకు రూ.5లక్షల నగదు ప్రోత్సాహకం ఇస్తానని బహిరంగంగా ప్రకటించారని.. ఈ ప్రకటన ఓ సమాజాన్ని రెచ్చగొట్టేలా ఉందని.. మరొక సమాజాన్ని లక్ష్యంగా చేసుకోవడానికి ప్రయత్నం అని, తద్వారా కలబురగి, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో తీవ్రమైన శాంతిభద్రతల విఘాతం కలిగించే అవకాశం ఉందని ఖురేషి ఆరోపించారు.
ఇలాంటి ప్రకటనలు విభజన, ద్వేషాన్ని ప్రోత్సహిస్తాయని.. సంబంధాలు దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేరస్తున్నారు. యత్నాల్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయని పలువురు పేర్కొన్నారు. పలువురు ఆయన మద్దతుదారులు వ్యక్తిగత అభిప్రాయమని వ్యాఖ్యానించారు. తాజాగా ఎమ్మెల్యేపై కేసు నమోదుకావడంతో రాజకీయాలు వేడెక్కాయి.

# డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికీ పోలీసుల విన్నపం.

సత్యమేవ జయతే- తెలంగాణ 1.ఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి.

2. నడవడానికి 2 సంవత్సరాలు.
3. స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు,
4. ఓటు హక్కు కై 18 సంవత్సరాలు,
5. ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు,
6. పెళ్ళికోసం 25నుండి 30 సంవత్సరాలు... ఇలా ఎన్నో సందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము.

కానీ...
ఓవర్ టేక చేసే సమయంలో.. వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము.

తర్వాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి..

కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి.

ముందు వెళ్ళేవారు వెళ్ళనీ.. వెనకాల హాయిగా వెళ్ళిపో..

దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ..హెల్మెట్ వాడుతూ.. వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి.

మీ కోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి..

జాగ్రత్తగా వెళ్ళండి.....

## కాంగ్రెస్ ఎన్నికల హామీని అమలు చేయాలి.. వికలాంగుల హక్కుల పోరాట సమితి డిమాండ్



సత్యమేవ జయతే - పాలకుర్తి పాలకుర్తి : పాలకుర్తి మండలం కుక్కలగూడూరు గ్రామంలో గురువారం ఆసరా పెన్షన్ దారులు, వికలాంగులతో, వికలాంగుల హక్కుల పోరాట సమితి సమావేశం నిర్వహించారు. వృద్ధులు వితంతువుల చేయూత పెన్షన్ రూపాయలు 4000, వికలాంగుల పెన్షన్ 6000 పెంచాలని, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న గోదావరిఖనిలో పెన్షన్ దారుల సదస్సుకు వచ్చేస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సదస్సు విజయవంతం చేయాలని తీర్మానించారు.

ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు కుక్క మహేష్, ఉపాధ్యక్షులు బెక్కం రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి ఏదుల జాసిన, ప్రచార కార్యదర్శి బెక్కం మల్లయ్య,సంయుక్త కార్యదర్శి బెక్కం రాజమ్మ, కార్యదర్శి కుక్క దుర్గయ్య, కార్యవర్గ సభ్యులు బెక్కం నంబయ్య,ముల్కల నర్సమ్మ, బేక్కం పద్మాలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ పాలకుర్తి ఇంచార్జ్ కొండల రాజేందర్ కుమార్, మండల నాయకులు రసపల్లి రవికుమార్, కాజీపేట రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బెక్కం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రహదారిపై రైతుల నిరసన



సత్యమేవ జయతే - ఇల్లెందు ఇల్లెందు : ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న పీఏసీఎస్ ఎరువుల గోదాం వద్దకు భారీ ఎత్తున యూరియా కోసం వచ్చిన రైతులు యూరియా లేదనడంతో న్యూ డెమోక్రసీ నాయకులతో కలిసి ప్రధాన రహదారిపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియా అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## తడ్కల్ లో వికలాంగుల మహాగర్జన ను విజయవంతం చేయాలి

సత్య మేవ జయతే జహీరాబాద్వృద్ధులు వితంతువులు మరియు వికలాంగుల. పెన్షన్ పెంపుకై తాడ్కల్ దేవి ఫంక్షన్ హాల్ లో తలపెట్టిన 15 ఆగస్టు న వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సు కు జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పెన్షన్ దారులు స్వచ్ఛందంగా రావాలని సంగారెడ్డి జిల్లా వి ఎచ్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ రాయికోటి నర్సిములు సీనియర్ నాయకులు హైమద్ పిలుపునివ్వడం జరిగింది. ఈ సదస్సు కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు విచ్చేస్తున్నారన్నారు. ఎట్టి మహా గర్జన ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఉల్లాస్, న్యాల్కల్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి జైరాజ్ మాదిగ వి ఎచ్ పి ఎస్ నాయకులు పి విఠల్, వెంకటేశం, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన ఆలుపెరుగని పోరాటం

## - సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి



సత్యమేవ జయతే - సత్యమేవ జయతే - కోరుట్ల

కోరుట్ల : సీపీఐ ప్రజల పక్షాన ఆలుపెరుగని పోరాటం చేస్తుందని సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో సీపీఐ పార్టీ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొనీ జిల్లాలో జైత్రయాత్ర మాదిరిగా ఎర్రజెండాలతో ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. పార్టీ చరిత్రను పల్లె పల్లెకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈనెల 20 నుంచి 22 వరకు మేడ్చల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విదానాలను, కార్మిక, ప్రజా రైతు సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తు పోరాటాలకు నాందిగా మహాసభలో ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామన్నారు. అనంతరం జిల్లా పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా చెన్న విశ్వనాథం, సహయ కార్యదర్శిగా ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెన్న సురేష్, సుతారి రాములు, ఎండి ముక్రం, మునుగూరి హన్మంతు, కొక్కుల శాంత, ఎన్నం రాధా, వెన్న మహేష్, ఎర్దండి భూమయ్య, ఉస్మాన్ అక్రమ్ పాషా, శనిగారపు ప్రవీణ్, మహమ్మద్ మౌలానా, మల్లాపూర్ రాజన్నలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని వెంకటరెడ్డితో పాటూ నాయకులు రాష్ట్ర నాయకులు కలవేని శంకర్ అభినందించారు. ఈమేరకు చాడ వెంకటరెడ్డిని సత్కరించిన జిల్లా నాయకులు మినట్ బుక్కు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### బసిరెడ్డిపల్లి గ్రామంలో తెల్లవారుజామున భూక్రంపన.

### బసిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్.

### ప్రజలు ఎలాంటి భయాలకు గురి కాకుండా ధైర్యంగా ఉండాలి..

### పర్యాటక ప్రాంతాల్లో బోటింగ్, ట్రెక్కింగ్ లు నిలిపివేత.

### జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి నిజం:జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.పరిగి మండలం బసిరెడ్డి పల్లి గ్రామంలో గురువారం తెల్లవారు జామున భూక్రంపణ వచ్చిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ ప్రక్రంపణలో ఇండ్ల పగుళ్లు జరిగితే గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి భయాలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 17 వరకు ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలని ప్రజలకు సూచించారు.జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా పర్యాటక ప్రాంతాల్లో బోటింగ్, ట్రెక్కింగ్ లు నిలిపివేయడం జరిగిందని పర్యాటకులు ఎవరు రాకూడదని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా వర్షాల వల్ల భారీగా ఉప్పొంగుతున్న పరిగి వాగును అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఆర్డీవో వాసు చంద్ర, తహసిల్దార్ వెంకటేశ్వరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

# నానో యూరియాతో సత్ఫలితాలు

## - వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి




సత్యమేవ జయతే - హనుమకొండ

హనుమకొండ : నానో యూరియాతో సత్ఫలితాలు పొందవచ్చని, ఖర్చు తగ్గి, అధిక దిగుబడి, భూసార పరిరక్షణ, పర్యావరణ హితమని జిల్లా వ్యవసాయ అధికారి(డీఏవో) కె.అనురాధ వివరించారు. హనుమకొండలోని ప్రెసిడెంట్ దాబాలో ఇఫ్కో ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డీఏపీ, నానో కాపర్, నానో జింక్పై వరంగల్, మహబూబాబాద్, ములుగు జిల్లాల సహకార సంఘాలకు, ఆగ్రోస్, డీసీఎంఎస్, డీలర్స్, అభ్యుదయ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

శాస్త్రవేత్త రావుల ఉమారెడ్డి మాట్లాడుతూ.. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొదటిసారిగా యూరియాని ద్రవరూపంలో తీసుకొచ్చిన ఘనత ఓ భారతీయుడని, ఇది దేశానికి గర్వకారణమన్నారు. అనురాధ మాట్లాడుతూ సంప్రాదాయ యూరియాను తగ్గించి నానో యూరియా, నానో డీఏపీ అధికంగా వాడాలని ఆమె సూచించారు. ఇస్కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపాశంకర్ నానో ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. నానో ఎరువుల్లోకూ పరిమాణం చాలా చిన్నగా ఉండి ఆకులపై పిచికారి చేయడానికి వీలుగా ఉండి పత్ర రంధ్రాల ద్వారా శోషించబడుతుందన్నారు. నానో మూరియాలో నత్రజని 20 శాతం ఉంటుందని, నానో డీఏపీలో నత్రజని 8 శాతం, భాస్వరం 16 శాతం ఉంటుందని ఇవి రెండు ఎకరానికి 500 ఎంఎల్ చొప్పున పిచికారి చేయాలని, వీటిని అన్నిరకాల పంటలపై పిచికారి చేయవచ్చని తద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.

వరంగల్ మార్కెటింగ్ మేనేజర్ విశాల్ షిండే మాట్లాడుతూ నానో ఎరువులు అనేవి వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పాకత పెంచుతాయని, వాటి నాణ్యత మెరుగుపరుస్తుందని, నేల ఆరోగ్యాన్ని పెంచి, గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందని, నానో ఎరువులు వాడడం వలన ఎరువుల వినియోగ సామర్థ్యం 80-90 శాతం వరకు పెరుగుతుందన్నారు. ఇఫ్కో కిసాన్ డోకెన్స్, నానో మోడల్ విలేజ్, ఇతర ఇఫ్కో సేవల గురించి ఆయన వివరించారు. అన్నదాతకు ఆసరాగా సంకట్ హరణ్ భీమా యోజన అందిస్తున్నట్లు, ఈ పథకంలో భాగంగా రైతు ఇఫ్కో ఎరువులను గాని (బస్తాలు) నానో యూరియా, నానో ఓఏపీ గాని కొని దురదృష్టావశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి మరణించినట్లయితే, ఒక బస్తా కానీ ఒక బాటిల్కిగాని రూ.10,000 ఉచిత ప్రమాద బీమా, గరిష్ఠంగా 2 లక్షల వరకు వర్తిస్తుందన్నారు. ఇది రైతు కుటుంబాన్ని ఆపదలో ఆదుకుంటుందని విశాల్ షిండే వివరించారు.

ములుగు వి.సురేష్కూమార్, మహబూబాబాద్ జిల్లా డీఏవో విజయ నిర్మల, శాస్త్రవేత్తలు డీవై రావు గోపినాథ్ , డాక్టర్ రాములు, నర్సంపేట డివిజన్ ఏడీఏ కె.దామోదరరెడ్డి, వరంగల్ ఏడీ కె.రవీందర్రెడ్డి, ఏవో టెక్నికల్ కృష్ణారెడ్డి, వరంగల్, హనుమకొండ మార్క్ఫెడ్ డీఎంఎస్, వరంగల్ మార్కెటింగ్ మేనేజర్ విశాల్షిండే పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారిపై చర్యలు తీసుకోవాలి..

### - ఆర్జేడీకి ఉపాధ్యాయ సంఘాల వినతి




సత్యమేవ జయతే - హనుమకొండహనుమకొండ : వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి మామిడి జ్ఞానేశ్వర్పై చర్యలు తీసుకోవాలని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడీ) కె.సత్యనారాయణరెడ్డికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ అకడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంవో) పై కులం పేరుతో దుర్భాషలాడడం, 'తమాషా చేస్తున్నావా?' అని బెదిరింపులకు గురిచేయడం హేయమైన చర్య అన్నారు. జిల్లా విద్యాశాఖను ముందుండి నడిపించాల్సిన స్థాయిలో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్న అతని తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కూడా 'రిజర్వేషన్లో ఉద్యోగం వచ్చింది కాబట్టి గ్రీన్ పెన్ను పట్టుకుంటే సరిపోతుందా?' అని ఏఎంవో సుజన్తేజను అవమానపరిచేలా మాట్లాడడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు.అంతేకాకుండా ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యల పట్ల నిర్లిప్త వైఖరి, ఉపాధ్యాయులను భయాందోళనలకు గురిచేసే విధంగా ప్రవర్తిస్తున్న డీఈవో తీరుపట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇలా కులనేపథ్యాన్ని కించపరిచే విధంగా, ఉపాధ్యాయులను అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్న డీఈవో జ్ఞానేశ్వర్పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్జీహెచ్ఎంఏ, టీఎస్యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్, టీపీయూఎస్, ఎస్సీఎస్టీయూఎస్ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు ఎస్.రవీందర్, శ్రీనివాస్రెడ్డి, భోగేశ్వర్, తాటికాయల కుమార్, సుజన్ ప్రసాదరావు, గోవిందరావు, వెంకటరమణ, ఆచార్య ప్రద్యుమ్న, పరశురాములు, నర్సయ్య, ఎస్.ఎ.రవూఫ్, ఎస్.వెంకన్న, కె.రవీందర్, గుండు కరుణాకర్, నామోజు శ్రీనివాస్, వి.అరవింద్కుమార్, కె.కుమారస్వామి ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### - సంగారెడ్డి డీఎంహెచ్ వో నాగ నిర్మల



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ వో నాగ నిర్మల గారు వైద్య సిబ్బందికి సూచించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోన నివసిస్తున్న ప్రజలకి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లాలోని ఆసుపత్రులలో రికార్డులు పరిశీలిస్తూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు అందే వైద్యం అందాలని వైద్య బృందనికి సూచించారు.

- ఈ సందర్భంగా డీఎంహెచ్ వో నాగ నిర్మల గారు మాట్లాడుతూ..

వర్షాలు కురుస్తున్న తరుణంలో అపరిశుభ్రత లోపించకుండా , డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. హై రిస్క్ గర్భిణిలో ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని విషయాన్ని పల్లెలలో స్థానికులకు తెలియజేయాలన్నారు.

# జాతీయ రహదారిపై నత్త నడకన ఫ్లైఓవర్ల పనులు...ప్రజల ఆగ్రహం

**= రెండేళ్లుగా పనులు పూర్తి కాక, రోడ్లు శిథిలావస్థ**

**= సుచిత్ర సెంటర్ %-% మేడ్చల్ రూట్ లో వాహనదారుల కష్టాలు**

**= హైకోర్టు న్యాయవాది ఆర్టీఐ తో కీలక ప్రశ్నలు**

**= ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేసే ఆలోచన**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 14, ( సత్యమేవ జయతే): బోయినపల్లి చెక్ పోస్ట్ నుండి మేడ్చల్ వరకు 44 వ జాతీయ రహదారిపై వరుసగా నిర్మిస్తున్న ఫ్లైఓవర్ల పనులు గత రెండేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయి. ఈ జాప్యం కారణంగా ప్రతిరోజూ వేలాది మంది వాహనదారులు ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలు, దుమ్ము, కాలుష్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు.

పనుల ఆలస్యంపై జాప్యం ఎందుకు...

పనుల ఆలస్యం వల్ల ఫ్లైఓవర్ల ఇరువైపులా ఉన్న రోడ్లు పూర్తిగా ధ్వంసమైపోయాయి. ముఖ్యంగా సుచిత్రా సెంటర్ రైల్వే స్టేషన్ నుంచి సుచిత్ర కూడలి వరకు సర్వీస్ రోడ్ చెత్త, బండరాళ్లు, నిర్మాణ వ్యర్థాలతో నిండిపోయి, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గుంతలు ఏర్పడడంతో వాహనాలు నెమ్మదిగా కదలడం వలన ఉద్యోగ రీత్యా ఆలస్యం అవుతుందని వాపోతున్నారు. ఈ మార్గంలో తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడటం సర్వ సాధారణమైపోయింది.

జాతీయ రహదారి ప్రాధికార సంస్థ (%చీనూ×%) ఈ పరిస్థితిని పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. హైకోర్టు న్యాయవాది కె.వి. రమణమూర్తి ఇటీవల సమాచార హక్కు చట్టం (%=ు×%) ద్వారా %చీనూ×%కి కీలక ప్రశ్నలు సంధించారు. పనులు ఎందుకు జాప్యం అవుతున్నాయి..? పనులు ఎప్పటికి పూర్తి అవుతాయి..? నిర్మాణ బాధ్యత ఏ సంస్థకు ఇచ్చారు..? సర్వీస్ రోడ్ ఎందుకు రాకపోకలకు అనువుగా లేదు..? అనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ఆయన కోరారు.

స్థానిక ప్రజల డిమాండ్లు

ఫ్లైఓవర్ల పనులను తక్షణం వేగవంతం చేయాలనికోరుతున్నారు. సర్వీస్ రోడ్లను మరమ్మతు చేసి శుభ్రపరచాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం అదనపు సిబ్బంది, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# అప్ప జంక్షన్%-%మన్నెగూడ బీజాపూర్ జాతీయ రహదారి పనులపై ఎమ్మెల్యే టీ రామ్మోహన్



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.అప్ప జంక్షన్%-%మన్నెగూడ బీజాపూర్ జాతీయ రహదారి పనుల పురోగతిని పరిగి ఎమ్మెల్యే %�d% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు సమీక్షించారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే %ు==% గారి నివాసంలో %చీనూ× ్రాణ% నాగేశ్వరరావు గారితో సమావేశమై,జరుగుతున్న పనుల ప్రగతి, నాణ్యత ప్రమాణాలు, సమయపాలనపై మరియు రోడ్డు ఇరువైపులా ఉన్న మర్రి చెట్ల విషయంలో గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు విషయంపై సమగ్రంగా చర్చించారు.పనులు వేగవంతం చేసి,నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే %ు==% గారు సూచించారు.అదే విధంగా, ఫోన్ లైన్ ద్వారా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గారితో మాట్లాడి,అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కొడంగల్ రైతుల పాదయాత్రకు అడ్డంకులు.. ఆంక్షలతో పోలీసుల అనుమతి





సత్యమేవ జయతే - కొడంగల్ కొడంగల్ : నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయపరమైన పరిహారం చెల్లించేంతవరకు భూసేకరణ చేపట్టరాదని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న పాదయాత్రకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజవర్గానికి చెందిన వందలాది మంది మక్తల్ మండలంలోని కాట్రేవపల్లి, ఎర్నాగానిపల్లి, కాచ్ వార్ గ్రామాల రైతులు మక్తల్ తహసీల్ కార్యాలయం వరకు పాదయాత్రను ప్రారంభించారు. జిల్లా భూ నిర్వాసితుల జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ప్రారంభించిన పాదయాత్ర ను అనుమతుల పేరిట మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి అడ్డుకొని రైతులను ఇబ్బందులపాలు చేశారు. పాదయాత్రకు నేషనల్ హైవే అథారిటీ అనుమతులు కావాలంటూ దాదాపు నాలుగు గంటల వరకు కచ్‌వార్ గ్రామం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. చివరకు నారాయణపేట డీఎస్పీ లింగయ్య ఆంక్షాలతో అనుమతి ఇవ్వడంతో పాదయాత్ర కొనసాగింది.

మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి బలవంతపు భూసేకరణ నిలిపివేయాలని, భూముల బేసిక్ ధరను నిర్ణయించేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి డీపీఆర్, అనుమతులు లేకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగమేఘాలపై రైతుల వద్ద భూములు లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న శ్రీహరి నియోజకవర్గంలో రైతులకు కొడంగల్ మాదిరిగా పరిహారం ఎందుకు ఇప్పిస్తాలేరో బహిర్గత పరచాలన్నారు. రైతులను ఇబ్బందుల పాలు చేస్తూ బలవంతంగా భూసేకరణ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ అండగా ఉండడంతోపాటు, రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం రైతులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర భూ నిర్వాసితుల కార్యదర్శి కిలే గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజుల ఆశి రెడ్డి, నాయకులు అన్వర్ హుస్సేన్, నరసింహారెడ్డి, తరుణ్, షమీ, సాగర్, రైతులు రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కేశవులు, శివ, తదితరులు ఉన్నారు.

## ఎగరాలి ఎగరాలి జాతీయ జెండా




పల్లవి: ఎగరాలి
ఎగరాలిస్వాతంత్ర్యపుజెండాఎగరాలి
ఎగరాలి ఎగరాలి మన త్రివర్ణ
పతాక పింగళి జెండా
ముచ్చటైన మువ్వన్నెల జెండా
ఎగరాలి ఎగరాలి.. సత్య మే వ
జయతే వికారాబాద్ జిల్లా.

చరణం: ఎందరో వీరుల
త్యాగఫలమేమన జెండాఆకాశమే
హద్దుగా ఎగిరే జెండా మనజెండా
శాంతిదూత కలలపంట
రెపరెపలమన జెండాజాతిపిత అహింసామార్గంపు టంచులు చూపిన మన జెండా
ఎగరాలోయ్"

చరణం: అల్లూరి సీతారామరాజు తెల్లదొరల సింహస్వప్నమే మన జెండా
భగత్ సింగ్ ధైర్యసాహసమే మన జెండా జై జవాన్ జై కిసాన్ నినాదమే మన జెండా
స్వరాజ్యం నా జన్మ హక్కు అన్న తిలక్ స్వరాజ్యపు జెండా.మన" జెండా." "ఎగరాలి "
చరణం : ఎందరోఉద్యమ వీరుల త్యాగ ఫలమే కాషాయపు జెండా మన జెండా
శాంతికపోతం అహింసామార్గ ఫలమే మన శ్వేతవర్ణపు జెండా పాడిపంటల మాగాణి పశు
మణిహారమే మన ఆకుపచ్చ జెండా ఇలపై ధర్మ పాలన చిహ్నమే అశోక ధర్మ చక్ర
కిరీటపంచుల మన జెండా "ఎగరాలి

రచన: డాక్టర్ పున్న .
విజయలక్ష్మీ
%ూెౌ=జు×ూ �d%రైటర్
కలం పేరు: భాస్కర విపంచి
సరూర్ నగర్ రంగారెడ్డి జిల్లా
చరవాణి: 9182741217..

## పొంగిపొర్లుతున్న వనదుర్గ ప్రాజెక్ట్..

**- దుర్గామాత ఆలయం మూసివేత**



సత్యమేవ జయతే - పాపన్నపేటపాపన్నపేట : ఏడుపాయల సమీపంలోని వనదుర్గ ప్రాజెక్టు పొంగిపొర్లడంతో వన దుర్గ మాత ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో పాటు సింగూర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడంతో వనదుర్గా ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో ఆలయ సమీపంలో ఉన్న వంతెనల వద్ద నీరు పెద్ద ఎత్తున ప్రవహిస్తూ నిజాంసాగర్ వైపు పరుగులు పెడుతుంది. దీంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అమ్మవారి ఆలయాన్ని గురువారం మూసివేశారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు.

సింగూరు ప్రాజెక్టు గేట్ల ఎత్తివేయడంతో నీరు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నదని, ఈ నేపథ్యంలో భక్తులు ఎవరు ఆలయం వైపు వెళ్లొద్దని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. వరద ఉధృతి తగ్గగానే ఆలయాన్ని సంప్రోక్షణ చేసి పునఃప్రారంభిస్తామని ఆలయ సిబ్బంది వెల్లడించారు. ఆలయం మూసివేసినందున పూజలు రాజగోపురంలో నిర్వహిస్తున్న విషయం భక్తులు గమనించాలని ఆలయ సిబ్బంది సూచించారు.

**కొందరు ప్రింట్ మీడియా సోదరులు అవస్థవాలను ప్రచారం చేయడ%శీ% మానుకోవాలి..**

**౨-మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..**



సత్యమేవ జయతే- మంగపేట ఈనెల 14.08.2025 అనగా గురువారం రోజున రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి %d% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న గారి సూచనల మేరకు,

ఈరోజు మంగపేట మండలం లోని బొంబాయి గూడెం గ్రామానికి చెందిన కొమరం సారయ్య గారి ఇల్లు నెలమట్టం అయ్యి బాత్రూం లో లో తల దాచుకుంటున్నారు అనే శీర్షిక తో కొందరు మీడియా సోదరులు రాసి తప్పుడు ప్రచారం చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు,మంగపేట మండలం లోనీ ప్రజలకు ఎవరైనా సరే ఇబ్బందులకు గురై ఉంటే మానవత్వం తో ఒకరికి ఒకరు సాయం చేసుకుంటూ ముందుకు నడిచే చైతన్య%శీ% కలిగిన మండలం మంగపేట అదేవిధంగా ఇటీవల కాలంలో వచ్చిన వర్షాల కారణం గా కొమరం సారయ్య గారి ఇల్లు కూలిపోవగా తాత్కాలికంగా ఒక చిన్న రూమ్ లో ఉంటుంటడ దాన్ని బాత్రూం లో ఉంటున్నట్టు చెప్పిరు అని ఆయన నే స్వయంగా చెప్పారు అదేవిధంగా ఈ విషయం పైన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారు ఆదేశాల మేరకు బియ్యం తో పాటుగా సరిపడ నిత్యావసర సరుకులు కొంత డబ్బులను అందించి కచ్చితంగా రానున్న రోజుల్లో ఆయనకు ఇల్లు ను కట్టిస్తాం అని హామీనీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం..

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా కార్యదర్శి మసిరెడ్డి వెంకట్ రెడ్డి, దామెర సారయ్య, మార్పుల దయాకర్, పోదెం పాపయ్య తదితరులు పాల్గొన్నారు...

# మహబూబ్‌నగర్‌లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వాన..





Statement Showing the Integrated Rainfall Particulars of Mahabubnagar District on 14.08.2025 (In. MMs)

| Sl. No. | Mandal Name | Rainfall Recorded Today |
|---|---|---|
| 1 | C.C.Kunta | 80.9 |
| 2 | Koilkonda | 52.3 |
| 3 | Gandeed | 84.7 |
| 4 | Hanwada | 90.6 |
| 5 | MahabubnagarRural | 75.5 |
| 6 | Devarkadara | 98.0 |
| 7 | Addakal | 92.6 |
| 8 | Musapet | 103.3 |
| 9 | Bhoothpur | 80.8 |
| 10 | MahabubnagarUrban | 91.0 |
| 11 | Nawabpet | 63.0 |
| 12 | Balanagar | 86.8 |
| 13 | Rajapur | 68.7 |
| 14 | Jadcherla | 123.0 |
| 15 | Midjil | 69.3 |
| 16 | Mohammadabad | 47.7 |
| 17 | Koukuntla | 96.9 |
| Total | | 1404.8 |
| District Average | | 82.6 |

Today's Mandalwise Avg. Rainfall(mm) from 13/08/2025 08:30Hrs to 14/08/2025 07Hrs in Mahabubnagar district

| S.No | District | Mandal | Rainfall(mm) |
|---|---|---|---|
| 1 | Mahabubnagar | Jadcherla | 126.0 |
| 2 | Mahabubnagar | Koukuntla | 111.5 |
| 3 | Mahabubnagar | Addakal | 94.5 |
| 4 | Mahabubnagar | Hanwada | 94.3 |
| 5 | Mahabubnagar | Mahabubnagar_Urban | 89.7 |
| 6 | Mahabubnagar | Devarkadara | 88.0 |
| 7 | Mahabubnagar | Chinna_Chintha_Kunta | 87.9 |
| 8 | Mahabubnagar | Balanagar | 83.2 |
| 9 | Mahabubnagar | Musapet | 83.0 |
| 10 | Mahabubnagar | Mahabubnagar_Rural | 78.0 |
| 11 | Mahabubnagar | Gandeed | 74.0 |
| 12 | Mahabubnagar | Koilkonda | 72.0 |
| 13 | Mahabubnagar | Midjil | 70.0 |
| 14 | Mahabubnagar | Rajapur | 64.8 |
| 15 | Mahabubnagar | Bhoothpur | 64.2 |
| 16 | Mahabubnagar | Nawabpet | 62.7 |
| 17 | Mahabubnagar | Mohammamdabad | 49.0 |
| District Average | | | 81.9 |
| District Total | | | 1392.8 |

సత్యమేవ జయతే - జడ్చర్ల

జడ్చర్ల : మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా వాన దంచికొడుతున్నది. బుధవారం రాత్రి నుంచి ఎడతెరపిలేకుండా వర్షం కురుస్తున్నది. దీంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటలు నీట మునిగాయి. భారీ వానకు దివిటిపల్లి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఐటీ పార్కుకు వెళ్లే రోడ్డు కోతకు గురైంది. దీంతో ఓ కంపెనీకి చెందిన బస్సు అదుపుతప్పి కోతకు గురైన గుంతలో పడిపోయింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి హాని జరుగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

ఇక జడ్చర్లలో నల్లకుంట చెరువు అలుగుపోస్తున్నది. జాతీయరహదారిపై ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. నారాయణపేట జిల్లా కోస్గి పరిధిలో బ్రిడ్జిపై నుంచి వాగు ప్రవహిస్తున్నది. వాగు ఉధృతికి కోస్గి-దౌల్తాబాద్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మక్తల్ మండలంలో కర్ని చెరువు అలుగుపారుతున్నది. దీంతో అధికారులు రాకపోకలు నిలిపివేశారు.

కాలువలో పడిపోయిన మహిళ..

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత బస్ స్టాండ్ సమీపంలో పెద్ద కాలువలో పడిపోయిన ఎల్లమ్మ(50)ను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ అప్పయ్య, ఫైర్ శాఖ అధికారులు సురక్షితంగా బయటకు తీశారు. ఈ ఘటనలో ఆమెకు ఎలాంటి గాయాలు కాలేదు. అనంతరం చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీఐ అప్పయ్య, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జానకి అభినందించారు.

## రెండో తరగతి విద్యార్థి నోటికి టేపు వేసి.. హింసించిన టీచర్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో దారుణం వెలుగు చూసింది. వనస్థలిపురం పరిధిలోని ఓ ప్రయివేటు స్కూల్‌లో ఓ విద్యార్థి నోటికి టేపు వేసి హింసించింది టీచర్. సదరు టీచర్ వేధింపులకు భయపడ్డ ఆ పిల్లాడు స్కూల్‌కు వెళ్లకపోవడంతో ఈ ఘటన వెలుగు చూసింది.

వనస్థలిపురానికి చెందిన ఓ విద్యార్థి.. స్థానికంగా ఉన్న ఓ ప్రయివేటు పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. అయితే ఆ విద్యార్థిని టార్గెట్ చేసిన టీచర్.. అతని నోటికి టేపు వేయడం, కళ్ల కింద పెన్సిల్‌తో గుచ్చడం వంటి భయంకరమైన పనులు చేసేది. టీచర్ వేధింపులు భరించలేక.. తాను స్కూల్‌కు వెళ్లనని చెప్పి గత 20 రోజుల నుంచి ఇంట్లోనే ఉంటున్నాడు. ఇంట్లో కూడా ముభావంగానే ఉంటున్నాడు.

ఈ క్రమంలో తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యంపై అనుమానం కలిగింది. రెండో తరగతి గదిలో ఉన్న సీసీటీవీ ఫుటేజీని తల్లిదండ్రులు పరిశీలించారు. విద్యార్థి నోటికి టేపు వేసి, పెన్సిల్‌తో కళ్ల కింద గుచ్చుతున్న దృశ్యాలను పేరెంట్స్ షాక్ అయ్యారు. అన్నెంపున్నెం ఎరుగని బాలుడిని హింసించిన టీచర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థి సంఘాల సహకారంతో స్కూల్ ముందు పేరెంట్స్ ధర్నా నిర్వహించారు. దీంతో స్కూల్ సిబ్బంది ధర్నా చేస్తున్న పేరెంట్స్, విద్యార్థి సంఘాల నాయకులపై దాడి చేశారు. దీంతో తీవ్రంగా స్పందించిన పేరెంట్స్ ఈ స్కూల్‌కు కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఏడాదికి రూ. 2 లక్షలు ఫీజు వసూలు చేసేది.. ఈ హింస కోసమనా..? అని ప్రశ్నించారు. ఈ ఘటనపై డీఈవో, ఎంఈవోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు మండిపడ్డారు.

## ఈషా గ్రామోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సత్యమేవ జయతే –సంగారెడ్డి ఆటలు సామరస్యాన్ని, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు అన్నారు. ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామోత్సవం వేడుకకు సంబంధించిన వాల్‌పోస్టరును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆవిష్కరించారు...ఈశా ఫౌండేషన్ గత మూడు సంవత్సరాలుగా గ్రామోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈశా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆటల ద్వారా వినోదంతోపాటు, అంతరించిపోతున్న సంప్రదాయ కళల పునరుద్ధరణే లక్ష్యంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గ్రామీణ ప్రాంతాల క్రీడలను ప్రోత్సహించడానికి ఈనెల 23 తేదీన సంగారెడ్డి అంబేద్కర్ మైనదానంలో పురుషులకు వాలీబాల్, మహిళలకు త్రోబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. 14 సంవత్సరాలు పురుషులకు ,13 – 21 పైబడి ఉన్న మహిళలు అర్హులని తెలిపారు...

గెలుపొందిన వారికి నగదును అందజేయనున్నారు...

కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, ఈషా వాలెంటరస్ పవన్ కుమార్ , సుభాన్, మనోజ్, జీవి శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, విఠల్, మోహన్ , సుమలత , భాను, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## ఆర్షద్ పటేల్ ను పరామర్శించిన బీజేపీసీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్



సత్య మేవ జయతే జహీరాబాద్ మొగుడంపల్లి మండలం మాడ్గి గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ఆర్షద్ పటేల్ కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొంది పూర్తి ఆరోగ్యం తో కోలుకున్న సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్ ఈ రోజు పట్టణంలోని రాంనగర్, బృందావన్ కాలనిలో వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థిని తెలుసుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రాయికోటి నర్సిములు ఉన్నారు.

### స్వయం ఉపాధితో యువత ఉన్నత శిఖరాలు అధిరోహించలి :పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు . అర్ద. సుధాకర్ రెడ్డి...




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. గురువారం వికారాబాద్ మున్సిపల్ లోని మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వాహ్ బిర్యానీ రెండవ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ . అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్బంగా హెూటల్ నిర్వాహకులు మనష్, డింపు లను అభినందించారు యువత స్వయంకృషితో వ్యాపార రంగంలో రాణించి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా తెలియజేసారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, ప్రవీణ్ మని, విజయ్ కుమార్,ప్రభాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు






సత్యమేవ జయతే –జహీరాబాద్ఈనెల 14వ తేదీన జహీరాబాద్ మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 7 మంది లబ్ధిదారులకు చెక్కులను గాను 1,90,000 విలువ గల చెక్కులను క్యాంపు కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ అందజేయడం జరిగింది....

కషింపూర్ కి చెందిన మెతకు అంజమ్మ గారికి 23,500 రూపాయలు , గోపాల్ గారికి 48,000 రూపాయలు ,గౌండలం రాజా రామ్ గారికి 25,500

బుచినెల్లి గ్రామానికి చెందిన జయదమ్మ గారికి 13,000 రూపాయ, రూబెన్ గారికి 28,500 రూపాయలు

గోవింద్ పూర్ గ్రామానికి చెందిన రాథోడ్ షీలా బాయి గారికి 22,500 రూపాయలు

చిరగ్ పల్లి గ్రామానికి చెందిన ఇస్మాయిల్ గారికి 29,000 రూపాయలు

ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, ఝర సంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , పాక్స్ చైర్మన్ మచ్చెందర్,మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం, మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్ , మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్,

బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్,మాజి సర్పంచ్ చిన్న రెడ్డి,శ్రీనివాస్ ,శివ ముదిరాజ్ ,రాథోడ్ భీమ్ రావు నాయక్, తదితరులు పాల్గొన్నారు.. ఈ సంధర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు గారికి , మండల పార్టీ అధ్యక్షుడు కి ,బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు.

%ళి8:06ౖావీ, 8/14/2025ఠి ం91 99594 79375: జుఅం

## సిపిఎం పోరాట ఫలితంగా డబుల్ ఇళ్ల తాళాలు అప్పగింత...

**తాళాల అప్పగింతపై సిపిఎం హర్షం...**

**పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం...**

**ఐక్యంగా పోరాడి సాధించిన లబ్ధిదారులకు జేజేలు...**

**%జూవీ% ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్...**

మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్న లబ్ధిదారులు...

జహీరాబాద్ పట్టణంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల తాళాలు ఇవ్వాలని గత కొన్ని నెలలుగా సిపిఎం ఆధ్వర్యంలో



నిరంతరాయంగా పోరాట ఫలితంగా ఈరోజు ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఇళ్ల తాళాలు ప్రజాప్రతినిధులు అధికారులు అందజేయడం జరిగింది, సిపిఎం పార్టీ ఎర్రజెండ నిరంతరాయంగా పోరాట ఫలితంగా తాళాలు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని, పేదలు ప్రజలు సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని ఈ సందర్భం నిదర్శనమని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్ మహిపాల్ అన్నారు.

తాళాలు అప్పగింత తర్వాత ఫంక్షన్ హాల్ వద్ద మహిపాల్ మాట్లాడుతూ అనేక ఆందోళన పోరాటాల ఫలితంగా తాళాలు రావడం జరిగిందని తాళాలు పేదలకు ఇవ్వడం వెనక సిపిఎం నిరంతర పోరాటం ఫలితమే అన్నారు. పేదల పక్షాన ప్రజల పక్షాన సిపిఎం ఉంటుందని, ఐక్యంగా లబ్ధిదారులందరూ పోరాడి విజయం సాధించిన లబ్ధిదారులకు జేజేలు తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన అధికారులకు ఇతరులకు ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. లబ్ధిదారుల మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఇంకా ఇవ్వని 134మంది లబ్ధిదారులకు కూడా త్వరలోనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిరుపతి మూతబీర్ ఐక్కన్న లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# ఓటర్ చోర్ .. గద్దె చోడ్

**ఓట్ చోర్ .. గద్దె చోడ్**

**ఓట్ల దొంగలు గద్దె దిగండి. .ఉద్యమం...ఏఐసీసీ పిలుపు..లో భాగంగా వికారాబాద్ లో ర్యాలీ.**

**.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..**

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. గురువారం అనగా ఆగస్టు 14న రాత్రి 8 గంటలకు దేశ వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో మాస్ క్యాండిల్ ర్యాలీలలో భాగంగా మన ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డా టి. రామ్మోహన్ రెడ్డి గారీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిజెఆర్ చౌరస్తా వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది .... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సంఘం బీజేపీ పార్టీ తో కుమ్మకు అయ్యి ఓటు హక్కును హరిస్తుంది అని తెలిపారూ..

లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ గారు గత లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారం సాధించడంలో వోట్ చోరీ జరిగిందని ఆరోపిస్తూ తగు సాక్షాలు మీడియా ముందు వ్యక్తపరిచారని గుర్తు చేశారు.

ఈ సందర్భంగా మహారాష్ట్ర లో ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్టు ఓటర్ లిస్ట్ లో నమోదు చేశారని, సరైన ఇంటి అడ్రస్ లేకుండా కొన్ని వేల ఓట్లు అదేవిధంగా ఒకే వ్యక్తికి చెందిన నాలుగైదు ఓట్లు చేసి ఎన్నికల్లో గెలిచారని రాహుల్ గాంధీ గారు ఆరోపించారని తెలిపారు. ఒక పార్లమెంట్ పరిధిలో లక్ష ఓట్లు డూప్లికేట్ ఓటుకు ఉన్నట్టు గుర్తించి వాటిని సాక్షాధారాలతో సహా రాహుల్ గాంధీ మీడియా ముందు పొందుపరచగా వారికి ఎలక్షన్ కమిషన్ నోటీసు ఇవ్వడం




విడ్డూరంగా ఉందని తెలిపారు.బిజెపి సుమారు 25 సీట్లలో ఇలాంటి చర్యలు చేపట్టి అధికారంలోకి వచ్చిందని ఆ 25 సీట్లలో బిజెపి అధితక్కువ మెజార్టీతో గెలిచి అధికారంలోకి వచ్చిందని తెలిపారు.

భారత ఎన్నికల సంఘం ఓటర్ లిస్టును డిజిటల్ రూపంలో ఇవ్వకుండా ప్రింట్లలో ఇచ్చి ఈ విషయాన్ని లోతైన పద్ధతుల్లో విశ్లేషించకుండా అడ్డుకుంటుందని బిజెపి పార్టీతో కుమ్మక్కై బిజెపిని అధికారంలో తేవడానికి ఎలక్షన్ కమిషన్ పనిచేస్తుందని రాహుల్ గాంధీ గారి నిర్దిష్టమైన ఆరోపణ ఈ ఆరోపణను ఖండించి నిరాధారమైన ఆరోపణ అని నిరూపించాల్సిన ఎలక్షన్ కమిషన్ రాహుల్ గాంధీ గారికి నోటీసులు ఇస్తే కాంగ్రెస్ తరపున పెద్ద ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పెద్ద ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

క్యాండిల్ ర్యాలీ ప్రదర్శనలో వికారాబాద్ జిల్లా నాయకులు వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ద సుధాకర్ రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ సత్య నారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి. రమేష్ రాం చంద్రారెడ్డి పీలారం మల్లేష్ పెండ్యాల అనంత్తయ్య శ్రీనివాస్ ముదిరాజ్ జంగయ్య బుచ్చయ్య కార్యవర్గం, అనుబంధ సంఘాల నాయకులు, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు...



### వికారాబాద్ జిల్లా బీజేపీ పార్టీ కార్యదర్శి గా బర్ల రఘుపతి...



వికారాబాద్ జిల్లా బీజేపీ పార్టీ కార్యదర్శి గా బర్ల రఘుపతి... సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ జిల్లా బీజేపీ పార్టీ కార్యదర్శి గా వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గిరిగేట్ పల్లి గ్రామానికి చెందిన బర్ల రఘుపతి ని వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి నియామక పత్రం ఇచ్చారు. రాష్ట్ర జిల్లా బీజేపీ అధిష్టానం కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రఘుపతి మాట్లాడు తూ రానున్న ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపు నాకు కృషి చేస్తానని అన్నారు. నాకు పదవి కోసం కష్ట పడ నాయకులకు ఎల్లప్పు డు రుణ పడి ఉంటాను అన్నారు.

# శనీశ్వరుడి ప్రత్యేకతలు



హిందూ సంస్కృతీ, సంప్రదాయాలలో శనిగ్రహానికి విశిష్టమైన ప్రాధాన్యత వుంది. కాలమానప్రకారం చంద్రడు పక్షంలోని పదమూడవ రోజును త్రయోదశి అని అంటారు. ఇది సంవత్సరంలో పన్నెండుసార్లు వస్తుంది. ఇందులో కొన్నింటికి హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత వుంది. శనికి త్రయోదశి అంటే చాలా ఇష్టం. అందుకే శనివారంనాడే శనిగ్రహానికి పూజలు నిర్వహిస్తారు. ఏ త్రయోదశి అయితే శనివారంరోజు సంభవిస్తుందో.. ఆరోజున శని విగ్రహాన్ని "శనీశ్వరుడి"గా పిలుచుకుంటారు. ఇటువంటి సమయంలో శని మానవులు కోరుయున్న యోగాలను అందించి, మూడు దోషాలను దూరం చేస్తాడని ప్రజలు విశ్వసిస్తారు. మొత్తం నవగ్రహాలకు ఈ శనీశ్వరుడు అధిపతి. పురాణాలప్రకారం త్రయోదశినాడు శనైశ్చరుని భక్తితో ఆరాధించిన వారికి ఎటువంటి అవాంతరాలు కలగుండా.. వారికి శుభం జరుగుతుందని తెలిపి వుంది. భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 24 గంటలు పడుతుంది. అదే శనిగ్రహం సూర్యుని చుట్టూ తిరగడానికి ఏకంగా 30 సంవత్సరాల కాలం పడుతుంది. అందుకే శనిగ్రమాన్ని "మందుడు" అని మహర్షులు పేరు పెట్టారు. అంతేకాదు... శనిగ్రహుడు జీవరాసులను సత్యమార్గంలో నడిపించడానికి అవతరించాడని కూడా వారు పేర్కొంటున్నారు. సాధారణంగా చాలామంది శని పేరు వినగానే అందరూ భయపడిపోతారు. ఆందోళనలకు గురి అవుతుంటారు. అయితే ఆయన్ని భక్తితో శ్రద్ధగా కొలిస్తే.. సకలఐశ్వర్యాలతోపాటు శుభాలను ప్రసాదిస్తాడని నమ్ముతారు. శనివారం - త్రియోదశినాడు నల్లటి దుస్తులు ధరించి, శనిస్వామికి నువ్వులనూనెతో అభిషేకం చేయిస్తే సంతోషిస్తాడని భక్తులు నమ్ముతుంటారు.

మందపల్లి మందుడు :తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేట మండలంలో మందపల్లి అనే గ్రామం వుంది. ఈ గ్రామంలోనే ప్రాచీనమైన శనీశ్వరాలయం వుంది. ఈ ఆలయానికి దగ్గరలోనే ధండిచి మహర్షి ఆలయం కూడా వుంది. పురాణాల ప్రకారం.. ధండిచి మహర్షి అసురులను చంపడానికి ఇంద్రుడికి తన వెన్నుముకను దానంగా ఇచ్చాడు. మందపల్లి శనీశ్వర స్వామి ఇతర ఆలయాలకు కాస్తంత భిన్నం. శత్రు, రోగ, రుణ బాధల నుంచి విముక్తి కోసం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. జాతక చక్రంలో శనితో సమస్యలున్నవారు కూడా వస్తుంటారు.పూర్వం అశ్వత్థ్, పిప్పలాదులనే రాక్షసులు ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునే మునులను సంహరించి వారిని భక్షించేవారట. అప్పుడు వారంతా వెళ్లి అక్కడే పరమేశ్వరుని తపస్సులో ఉన్న శనీశ్వరునితో మొరపెట్టుకున్నారట. వారి ఆవేదనలను విన్న శనీశ్వరుడు ఆ రాక్షసులను హతమార్చాడు. అసుర సంహారం వల్ల కలిగిన బ్రహ్మహత్యాపాతకాన్ని నివారించుకునేందుకు మందపల్లిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశాడట. అప్పట్నుంచి ఆ ఆలయం శన్కేశ్చర క్షేత్రంగా పేరుపొందింది. అర్ధాష్టమశనితోనూ బాధపడేవారు ఈ స్వామికి త్కెలాభిషేకం జరిపిస్తే అవన్నీ తొలగిపోతాయని ప్రతీతి. ఇటీవలే కర్ణాటకలోని ఉడుపిలో దేశంలోనే అతిపెద్దద్కెన శనీశ్వరుడి విగ్రహాన్ని (23 అడుగులు) ఆవిష్కరించారు.

## వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః



పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవ సరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

## హడావుడిగా స్నానం చేయడం సరైంది కాదు!



ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి స్నానం ఎలా చేయాలోనన్న విషయం అస్సలు తెలియదు. హడావుడిగా బాత్‌రూమ్‌లోకి వెళ్లడం, అలా నాలుగు మగ్గులు ఒంటి మీద నీళ్లు చల్లుకుని స్నానం అయ్యిందనిపించుకుని పనులకు బయలుదేరడం.. ఇలా చాలామంది చేస్తుంటారు. మరికొంత మంది అసలు మొత్తం శరీరం తడవకుండానే స్నానం అయిపోయిందనిపిస్తుంటారు. అయితే.. ఈ విధంగా స్నానం ఆచరించడం ఏమాత్రం సరైంది కాదని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. స్నానం ఆచరించుటకు సరైన విధి వుంది. దాని ప్రకారం నడుచుకుంటేనే స్నానం ఆచరించినట్లవుతుంది. దీని గురించి తెలుసుకోవడం కంటే.. మరో విషయాన్ని తెలుసుకోవాల్సి వుంది. స్నానాలు పలురకాలుగా వుంటాయి. అవేమిటంటే.. సముద్రస్నానం : స్నానాలన్నింటిలో ఇది ఎంతో శ్రేష్టమైంది. ఎందుకంటే ఆ నీటిలో ఉప్పు ఉంటుంది. ఉప్పు వలన శరీరంలోని మలినాలు పూర్తిగా నశించి.. శుభ్రం అవుతారు. అప్పుడు ఎంతో హాయిగా అనుభూతి పొందుతారు. నదీ స్నానం : సముద్ర స్నానం తర్వాత ఉత్తమమైంది నదీ స్నానం. ఉదయాన్నే నదీ స్నానం చేయటం వలన చర్మరోగాలు దరిచేరవు. నదులు కొండలూ, కోనలు, చెట్లూ అడవుల గుండా ప్రవహించడం వలన వాటిలో ఎన్నోఔషధ విలువలు చేరుతాయి. అందకే నదీ స్నానం ఆరోగ్యదాయకం అని చెప్తారు. పుష్కర స్నానం : పుష్కర సమయంలో స్నానం చేయడం వలన స్త్రీ, పురుషుల చేత పుట్టినప్పటి నుంచీ చేయబడిన పాపం తొలిగిపోతుంది అని నమ్మకం. ఆ సమయంలో మనమే కాదు, ముక్కోటి దేవతలు నదిలో స్నానం ఆచరించి తరిస్తారని భక్తుల విశ్వాసం.

ఇంట్లో స్నానం : పుష్కరస్నానం తర్వాత వచ్చేది ఇంట్లో చేసే స్నానం. ఎక్కువ వేడిగానీ, బాగా చల్లగా ఉన్న నీటితో గానీ స్నానం చేయకూడదు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం వలన శరీరానికి హాయి చేకూరుతుంది. రోగులు, చిన్నపిల్లలు దీనికి మినహాయింపు. హడావుడిగా కాకుండా ఒక పద్ధతిలో స్నానం ఆచరించాల్సి వుంటుంది.స్నానం చేయటం అనేది ఒక విధి మాత్రమే అనుకుని ముగించుట కన్నా అది ఒక భోగంలా సంతృప్తిగా అనుభవించుట నేర్చుకోవాలి. అందుకే ఆనాడు స్నానఘట్టాలు, స్నాన గదులకు మన వారు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వుంటారు.

# ఇచ్చేది, ఇప్పించేదీ భగవంతుడే!

పూజలు, వ్రతాలు, నోములు, దానాలు వంటి పుణ్యకార్యాలు ఏవి చేసినా కర్త ఏదో ఫలాన్ని ఆశించడం సర్వసాధారణం. కోర్కెలు లేకుండా ఎవ్వరూ సాధారణంగా పుణ్యకార్యాలు చేయరు. ఎవరైనా నిష్కామంగా అవి చేస్తున్నారంటే నిజంగానే వాళ్లు 'భగవద్విజ్ఞానం' పూర్తిగా అర్థమైనవారని తెలుసుకోవాలి. అటువంటివారు చాలా అరుదు. కోర్కెల కోసం పూజా వ్రతాదులు చేసేవారికి తాము పూజిస్తున్నది దేవతలనో, భగవంతుడినో కూడా తెలియని స్థితి ఉంటుందంటే పొరపాటు కాదు. 'ఎవరిని పూజించినా ఆ పరమేశ్వరునికే చేరుతుంది. అందరూ ఒక్కటే. అన్ని మార్గాలూ చివరికి మనలను చేర్చేది ఒకే గమ్యానికి..' ఇటువంటి మాటలు ఈ విషయాన్నే నిరూపిస్తాయి. 'భగవద్గీత'లో శ్రీకృష్ణ భగవానుడు 'దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి' (7-23) అన్న అసలు రహస్యం చెప్పారు. అంటే, 'దేవతలను పూజించేవారు దేవతాలోకాలకు వెళతారు. కానీ, నా భక్తులు నాదైన పరమలోకానికి చేరుకుంటారు' అన్నారాయన. 'అల్పబుద్ధి కలిగిన మానవులే దేవతలను పూజిస్తారు. కానీ, ఆ దేవతలు ఇచ్చే ఫలాలు పరిమితమైనవి, తాత్కాలికమైనవి' అన్న పలుకులు స్వయాన ఆ దేవదేవునివే అంటే మనందరం తప్పక విశ్వసించాలి.

'దేవతారాధకులది అల్పబుద్ధి' అని శ్రీకృష్ణుడు ఎందుకన్నట్టు? నానారకాల దేవతలను పూజించేవారంతా ఎంతో శ్రద్ధతో, ఏకాగ్రతతో, తపస్సుతోనే తమలోని భక్తిని చాటుతుంటారు. దృఢదీక్షలూ చేపడుతుంటారు. వారి భక్తికి, ఉపాసనకు తగ్గట్లుగానే కోర్కెలు సైతం తీరుతూనే ఉంటాయి. దానితో ఆ దేవతల పట్ల వారిలోని శ్రద్ధ మరింత పెరుగుతుంది. కానీ, ఇక్కడ మనం గ్రహించవలసిన సత్యమొకటున్నది. దానినే శ్రీకృష్ణ భగవానుడు వెల్లడించాడు.'ఎవరేని ఒకానొక దేవతను పూజించగోరగానే నేనే వారి శ్రద్ధను సుస్థిర పరుస్తాను. అలా వారు ఆ దేవతకు అంకితమయ్యేటట్లు చేస్తాను (7-21)'. 'ఇంతటి శ్రద్ధతో వారు ఒక ప్రత్యేకమైన దేవతను పూజించి తమ కోర్కెలను ఈడేర్చుకుంటారు. కానీ, నిజానికి ఆ వరాలన్నీ కేవలం నా ద్వారానే ఇవ్వబడతాయి (7-22)'. చాలామంది ఈ వాస్తవాన్ని తెలుసుకోలేకపోతున్నారు. అందుకే, వారిని 'అల్పబుద్ధి పరులు'గా దేవదేవుడు 'భగవద్గీత'లో అభివర్ణించాడు. పిల్లలు అమ్మను డబ్బు అడిగితే 'నాన్న ఇచ్చిన డబ్బునే' ఆమె వారికిచ్చినట్టు. ఇదీ అలాంటిదే. తనకు 'అమ్మనే డబ్బు ఇస్తున్నదన్న' అమాయకత్వం ఆ పిల్లలది. కానీ, ఎప్పుడైతే వారు జ్ఞానవంతులవుతారో అప్పుడు నాన్నకు ఆధీనులవుతారు. నాన్న నుంచే నేరుగా అన్నీ పొందుతారు. అయినా, ఆ వేళలోనూ అమ్మపట్ల అనురాగంతో, గౌరవంతోనే ఆ పెరిగిన పిల్లలుంటారు. (ఈ రోజుల్లో ఆడవారూ సంపాదిస్తున్నారు అదే వేరే విషయం). అనేకమంది భక్తుల నైజం ఇలానే ఉంటుంది. వారు అందరు దేవతలను ఆరాధించినా పూజించేది భగవంతుడినే. భగవంతుడు- దేవతల సంబంధం గురించిన ఈ విషయాన్ని తెలుసుకోగలగడమే ఇక్కడ ముఖ్యం. ఫలితంగా మనలోని అల్పబుద్ధిని అధిగమించవచ్చు.

నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానాం
ఏకో బహూనాం యో విదధాతి కామాన్



- కఠోపనిషత్ (2.2.13)

జీవులందరు నిత్యులే. వారిలో మానవులు, దేవతలు కూడా వస్తారు. వారంతా చైతన్యపూర్ణులే. అయితే, నిత్యులలో పరమనిత్యుడు, చైతన్యులలో పరమ చైతన్యపూర్ణుడు భగవంతుడే. ఆతడు మాత్రం ఒక్కడే. మిగిలినవారంతా అనంతసంఖ్యలో ఉంటారు. ఆ ఒక్క భగవంతుడే మిగిలిన అందరి అభీష్టాల (కోరికలు)ను తీరుస్తుంటాడు. నిజానికి సర్వుల సకల అభీష్టాలను తీర్చేది, తీర్చగలిగేది దేవదేవుడైన భగవంతుడు మాత్రమే. ఆయన ఇచ్చిన వాటినే దేవతలు తమ చేతుల మీదుగా భక్తులకు ఇస్తుంటారు. ఇటువంటి 'పరమాద్భుత కర్మలు' చేసే భగవంతుడిని తెలుసుకోవాలంటే 'భగవద్గీత'ను ఆశ్రయించవలసిందే. అప్పుడు 'భగవద్విజ్ఞానం'తో కూడిన భగవదాశ్రయం మనకు లభిస్తుంది. ఫలితంగా ఇహపరాలలో సమస్తాభీష్టాలూ నెరవేరుతాయి.

# హరే రామ హరే రామ- రామ రామ హరే హరే ?



'బ్రహ్మాండ పురాణం'లోని ఈ 'మహామంత్రం'తో కూడిన బృహత్ 'జపయజ్ఞం'లో భక్తులు అధికసంఖ్యలో భాగస్వాములు కావాల్సిందిగా ఒడిశా జగన్నాథపురి స్వామి చిన్మయ కృష్ణదాస ఇటీవల పిలుపు నిచ్చారు. ఈ మంత్రం గొప్పతనం పై పురాణంలో ఎంతో వివరంగా ఉన్నట్టు ఆయన చెప్పారు. '1000 విష్ణు నామాలూ 1 రామ నామం, 3 రామ నామాలూ 1 కృష్ణనామం. ఈ 'మహామంత్రం'లో కృష్ణుని నామం 4 మార్లు వుంది. కనుక, 4 కృష్ణ నామాలూ 12 రామ నామాలు. అలాగే, ఇందులో రామ నామం కూడా 4 మార్లు వున్నందున, 12౦4ా 16 రామ నామాలూ 1 'మహామంత్రం'. ఒక రామ నామం వెయ్యి విష్ణు నామాలకు సమానం కాబట్టి, 16 రామ నామాలూ 16,000 విష్ణు నామాలు. ఈ లెక్కన, 1 మాల (108 పూసలూ 16,000 %ఇ% 108ా 17,28,000 విష్ణు నామాలు. 16 మాలలూ 17,28,000%ఇ% 16ా 2,76,48,000 విష్ణు నామాలు.'మంత్రాలన్నిటిలోకీ రాజువంటిది ఈ మహామంత్రం. అందువల్లే, కలియుగంలో మానవులకు మోక్షాన్ని చేకూర్చే అత్యంత శక్తివంతమైన మంత్రంగా దీనినే శాస్త్రాలు పేర్కొన్నాయి' అని కృష్ణదాస తెలిపారు. ఈ జపయజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ఎవరికి వారు తమ శక్తి కొలది 'హరే కృష్ణ' మంత్రాన్ని జపించాలని ఆయన చెప్పారు. 'ప్రతి రోజూ కనీసం 10 నిమిషాలపాటు మంత్రాన్ని జపించవలసిందిగా ఆయన సూచించారు. 2021 ఏప్రిల్ 21 శ్రీరామనవమి వరకు అంతా కలిసి 108 కోట్లమేర జపయజ్ఞంలో భాగస్వాములను చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ జపయజ్ఞంలో పాల్గొనాలను కొనేవారు తత్సంబంధ 'జప క్లబ్' గ్రూప్‌లో చేరవలసి వుంటుంది. ఈ జప ప్రభావం వల్ల కరోనా మహమ్మారి నుంచి విముక్తి మనకు లభించగలదని కూడా కృష్ణదాస విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని ఎక్కడివారైనా ఈ జపయజ్ఞం బృందంలో చేరవచ్చు. వాట్సాప్ నంబర్: 89197 17982. లింక్స్: ,

# కర్మ ఫలితమే అదృష్టం

"మనం జీవితంలో ఆచరించే కర్మను బట్టే మన అదృష్టం ఆధారపడి ఉంటుంది. ఇదే జీవిత రహస్యం. అందుకే ఎవరి అదృష్టం వారి చేతల ద్వారానే నిర్ణయించబడుతుంది కానీ మరేది కాదు" అంటారు మహాత్మా కబీరు. శక్తి వంచన లేకుండా చేసే కృషి వల్లే అదృష్టం కలుగుతుందనేది కబీరు అభిప్రాయం. కష్టేఫలే, కృషితో నాస్తి దుర్భిక్షం అని మన పెద్దలు చెప్పిందీ ఇదే.మనిషి జీవితం ఎన్నెన్నో మలుపులు తిరుగుతుంటుంది. ప్రతి మలుపూ ఏదో ఒక ప్రభావాన్ని చూపుతుంది. మనం చేసే మంచి పనులు మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని కొందరంటే మనం గతంలో చేసుకున్న దాన్ని బట్టే ఈ స్థితి అని మరికొందరంటారు. విష్ణుమూర్తి ఈ భూమ్మీద రామునిగా అవతరించి.. తనకు ఎదురైన కష్టాలను సహనంతో ఎదుర్కొని, నిరంతరం సత్కర్మలను ఆచరించి పురుషోత్తముడయ్యాడు. శ్రీకృష్ణుడు కూడా.. అదృష్టం కోసం ముక్కుమూసుకుని తపస్సు చేయాలని చెప్పలేదు. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేయాలని బోధించలేదు. సంసారం దుఃఖసాగరమని నిరాశపడకుండా మనిషి సహజ స్వభావమైన కర్మ చేయాలని, ఆ చేసేదేదో మంచి కర్మ చేయాలని అర్జునికి బోధిస్తాడు. అంటే మంచి పనులే మనిషికి అదృష్టాన్ని తెచ్చిపెడుతూ మనిషి సుఖసంతోషాలతో జీవించే అవకాశం కల్పిస్తుందని పరమాత్ముని బోధనసారం."మనిషి నిస్వార్థంతో చేసే మంచి పనుల వల్లే మంచి ఫలితం సిద్ధిస్తుంది. సిద్ధాంతాలు, మతాచారాలకు అతీతంగా.. అనుక్షణం స్వార్థ రహితమైన కర్మను ఆచరించడమే ప్రతి మనిషి పరమావధి. అలా చేయడంవల్ల ఒనగూరే ఫలితాలెన్నో!" అన్నారు స్వామి వివేకానంద. ఒక్కొక్కప్పుడు మంచి పనులతో మనిషి కష్టాలెదుర్కొనే పరిస్థితి రావచ్చు. అలాంటి సందర్భాల్లో ధైర్యంగా వాటిని ఎదుర్కొంటే అంతిమంగా మంచి ఫలితమే లభిస్తుంది.

సత్య హరిశ్చంద్రుడు తాను ఇచ్చిన మాటను నెరవేర్చడం కోసంఅష్టకష్టాలను భరించడమే గాక, భార్యాబిడ్డలను సైతం అమ్ముకున్నాడు. తాను కాటికాపరిగా మారాడు. ఎన్ని కష్టాలెదురైనా.. సత్యాన్ని విడువకుండా ప్రయత్నించి భగవత్ సాక్షాత్కారాన్ని పొందాడు. అదీ సత్కర్మల శక్తి.

# దయాపరుడు

విక్రమార్క చక్రవర్తి అనంతరం ఆయన కుమారుడు కీర్తికేతుడు రాజ్యానికి వచ్చాడు. తండ్రిలా కాకుండా దయాహీనుడై ప్రజలపై ఎన్నో పన్నులు విధించాడు. తన కొడుకైన విజయ భాస్కరుడు పేదలకు దానధర్మాలు చేయడం తట్టుకోలేక కొడుకుతోపాటు భార్యకు కూడా మరణశిక్ష విధించాడు కీర్తికేతుడు. అదృష్టవశాత్తూ మరణం నుంచి తప్పించుకున్న విజయభాస్కరుడు.. దొంగలు ఓ ఆడపిల్లను కాళికాదేవికి బలివ్వడానికి తీసుకురావడం చూశాడు. వెంటనే, ఆ విగ్రహాన్ని నరికేయడానికి కత్తి ఎత్తాడు. "మాతా! నువ్వు మూడులోకాలకూ పూజ్యురాలవు. అటువంటి నిన్ను నేను రక్షించడమేమిటి? నువ్వే మమ్మల్ని చల్లగా చూడాలి. ఇకనుంచి బలులు స్వీకరించనని మాటిచ్చావు. నాకంతే చాలు" అంటూ అమ్మవారికి నమస్కరించాడు విజయభాస్కరుడు. పక్కనే కట్టిపడేసి ఉన్న అమ్మాయిని తీసుకుని అక్కడినుంచి బయటికి వచ్చేశాడు. కొడుకు తీసుకువచ్చిన అమ్మాయితో అనునయంగా మాట్లాడి వివరాలు రాబట్టింది మహారాణి చారుమతీదేవి. ఆ అమ్మాయి పేరు కలభాషిణి. చంద్రగుప్త మహారాజు కూతురు. వాళ్లది చంద్రప్రస్థ నగరం అని తెలుసుకుని, ఆమెను తన తల్లిదండ్రులకు అప్పగించాలనే సంకల్పంతో.. తల్లీ కొడుకులిద్దరూ చంద్రప్రస్థానికి బయల్దేరారు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత ఒకనాటి సాయంత్రం వేళకు నగరానికి కొద్దిదూరంలోని ఒక గ్రామానికి చేరుకున్నారు.



అక్కడ ఒక నిరుపేద బ్రాహ్మణుని ఇంట్లో ఆ రాత్రికి వాళ్లు ముగ్గురూ బస చేశారు. భోజనాలయ్యాక మాటలమధ్యలో ఆ బ్రాహ్మణ దంపతుల దీనగాథ విని, విజయభాస్కరుడు నిలువునా కరిగిపోయాడు. కానీ, వాళ్లకు ఎలా సాయం చేయాలో తోచలేదు.

మరునాడు వీధి అరుగుమీద కూర్చుని ఉండగా విజయభాస్కరునికి ఒక దండోరా వినిపించింది.

"అందరూ వినండహో.. పదిరోజుల కిందట కోటలో దొంగలు పడ్డారు. సొమ్ముతోపాటు యువరాణి వారిని కూడా ఎత్తుకుపోయారు. యువరాణిని తెచ్చి అప్పగించిన వారికి అర్ధరాజ్యంతోపాటుగా, ఆమెనిచ్చి పెళ్లి చేస్తామని రాజుగారు ప్రకటించారహో!"..

అది విన్న విజయభాస్కరుడు ఓ నిర్ణయానికి వచ్చి.. "చాటింపు విన్నారు కదా! ఆ అమ్మాయే యువరాణి కలభాషిణి. ఆమెను తీసుకువెళ్లి రాజుగారికి అప్పగించమని మీ అబ్బాయితో చెప్పండి. మీకు అర్ధరాజ్యం దక్కుతుంది. మీ దారిద్ర్యం తొలగిపోతుంది" అన్నాడు విజయభాస్కరుడు.. ఆ ఇంటి యజమానితో. అతడి మంచిమనసుకు తన కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియక రెండు చేతులూ జోడించాడు బ్రాహ్మణుడు. తన కుమారుడైన నిగమశర్మను పిలిచి, సంగతి సందర్భాలు వివరించి చెప్పాడు. విజయభాస్కరుడు ఇచ్చిన కత్తిని చేతబట్టుకుని, యువరాణిని తీసుకుని కోటకు వెళ్లాడు నిగమశర్మ.

మహారాజుకు యువరాణిని అప్పగించాడు. ఆయన ఆనందం పట్టలేక నిగమశర్మను కౌగిలించుకుని..

"అయ్యా! మీరెవరు? మా అమ్మాయిని మీరెక్కడ చూశారు?! దొంగలేమయ్యారు?! వాళ్లు దోచుకున్న సొమ్ములు దొరికాయా?" అని ప్రశ్నించాడు. "మహారాజా! మాది ఈ పట్టణమే! ఇటీవల నేను ఉత్తరదేశ యాత్రలు చేసి, అడవి మార్గం నుంచి తిరిగి వస్తున్నాను. ఓ పదిమంది దొంగలు ఈ అమ్మాయిని ఎత్తుకుని వెళుతుంటే నా కత్తితో ఎదిరించాను. దెబ్బకు వాళ్లు పారిపోయారు" అని సమాధానం ఇచ్చాడు నిగమశర్మ.

"బ్రాహ్మణుల్లా ఉన్నారు. మీకు సాము చేయడం తెలుసా? కదురు తిప్పగలరా?!" అడిగాడు మహారాజు.

"జంధ్యాలు వడుకుతాను కనుక, కదురు తిప్పగలను. సాము గరిడీలు తెలియవు" అని అమాయకంగా చెప్పాడు నిగమశర్మ.

అతడివంక జాలిగా చూసి.. "జంధ్యాలు వడికే కదురు కాదు స్వామీ! కత్తితో కదురు తిప్పగలరా!? ఏదీ ఆ కత్తి ఓసారిలా ఇవ్వండి" అని అడిగి తీసుకున్నాడు చంద్రగుప్తుడు.

దానిపై 'విక్రమార్క చక్రవర్తి' అన్న పేరు చూసిన తరువాత, ఏదో మోసం జరుగుతున్నదనే అనుమానం అతనిలో బలపడింది. ఆలోచనలో పడ్డాడు.

ఇంతలో నిగమశర్మ కొద్దిగా హడావుడి చేస్తూ.. "మీ కుమార్తెను తెచ్చి ఇచ్చినవారికి అర్ధరాజ్యం, ఆమెనిచ్చి వివాహం జరిపిస్తామన్నారు. తొందరగా పెళ్లి ముహూర్తం పెట్టించండి" అన్నాడు దర్పంగా.

మహారాజు అతడి తీరుకు చిరాకుపడ్డాడు.

"ప్రస్తుతానికి ఈ వెయ్యి వరహాలూ పట్టుకుపో! పెళ్లి సంగతి తరువాత చూద్దాం" అని అతణ్ని పంపించి వేశాడు. కుమార్తె వద్దకు వెళ్లి..

"నిన్ను కాపాడిన వాళ్లెవరమ్మా? ఇప్పుడు వచ్చిన అబ్బాయేనా?!" అని ఆరా తీశాడు. "కాదు నాన్నగారూ!" అంటూ ఆమె జరిగినదంతా పూసగుచ్చినట్లు వివరించింది. వెంటనే సైన్యాన్ని వెంటబెట్టుకుని నిగమశర్మ ఇంటికి వెళ్లాడు చంద్రగుప్తుడు. అక్కడ విజయభాస్కరుణ్ని చూస్తూనే.. 'నా కూతురు చెప్పిన వీరుడు ఇతడే అయి ఉంటాడు' అని ఊహించగలిగాడు. కానీ, నిగమశర్మ కుటుంబానికి సాయం చేయాలని తీర్మానించుకున్నందువల్ల, విజయ భాస్కరుడు తన ఉనికిని దాచిపెట్టాడు. తానో బాటసారిని మాత్రమేనని చెప్పాడు. చేసేది లేక చంద్రగుప్తుడు తిరిగి వెళ్లిపోయాడు. విజయభాస్కరుడు వెంటనే తల్లిని తీసుకుని అక్కడినుంచి నిష్క్రమించాడు. కొన్నిరోజుల ప్రయాణం తరువాత చిత్రకూటమనే అగ్రహారానికి చేరుకున్నాడు. అక్కడ ధనవంతుల ఇళ్లన్నీ విడిచిపెట్టి ఒకానొక పేదగృహాన్ని ఎంపిక చేసుకున్నాడు. గుమ్మం ముందు నిలబడి ఇంట్లో వారిని పిలిచాడు.

యజమానురాలు బయటికి వచ్చింది.

"అమ్మా! మేము పరదేశీయులం. ఈమె మా తల్లి. చాలాదూరం నడిచి రావడం వల్ల అలిసిపోయింది. ఈ పూటకు మీ ఇంట్లో ఆతిథ్యం ఇవ్వగలరా?" అని అడిగాడు విజయభాస్కరుడు.

అందుకామె.. "ఎంతమాట.. రండినాయనా!" అని ఆహ్వానించింది.

చారుమతి లోపలికి వెళ్లింది. విజయభాస్కరుడు స్నానానికి బయల్దేరుతుండగా.. ఆ ఇల్లాలు తన ఆఖరు కొడుకైన గుణసాగరుడిని తోడు పంపించింది. స్నానం చేస్తున్నంతసేపూ గుణసాగరుడు చెప్పిన మాటల్లో విజయ భాస్కరునికి కొన్ని సంగతులు తెలిశాయి.

ఒకప్పుడు విక్రమార్క మహారాజు దేశాటన చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఒక విప్రుని ఇంట్లో బసచేశాడు. ఆయన చేసిన ఉపచారాలకు సంతోషించి, ఈ అగ్రహారాన్ని రాసిచ్చాడు. క్రమంగా అగ్రహారం పెరిగి పెద్దదైంది. ఇక్కడివారంతా మహాపండితులు, ధనవంతులయ్యారు. ఒక్క గుణసాగరుని కుటుంబమే ఆర్థికంగా వెనుకబడింది. అతనికి ఏడుగురు అన్నలున్నారు. వారంతా కొద్దోగొప్పో చదువుకున్నారు. సంపాదన కోసం దేశాటన చేస్తున్నారు. ఇతనికి మాత్రం చదువు అబ్బలేదు.. ఇంతవరకూ విషయాలన్నీ చెప్పిన తరువాత.. "అన్నా! నన్నూ మీతోపాటు రానివ్వండి. ఏదో పని చేసుకుని బతుకుతాను" అని కోరాడు గుణసాగరుడు.

ఆ మాటలు విని విజయభాస్కరునికి చాలా జాలివేసింది. కానీ, తనకే ఏ దిక్కూ లేనప్పుడు మరొకరిని ఎలా పోషించగలడు?! అందుకనే మిన్నకుండిపోయాడు. భోజనాదికాలు పూర్తయిన చాలాసేపటికి ఆ ఇంటి యజమాని దేవభట్టు వచ్చాడు. ఆయన్ని చూస్తూనే..

"ఇంత ఆలస్యం చేశారేం?!" అని అడిగిది భార్య.

అందుకు దేవభట్టు.. "ఈవేళ ఒక విశేషం చూశాను. నేను రాజవీధిలో ఒక అంగడిలో కూర్చుని ఉండగా భటులు కొందరు ఒక బంగారు విగ్రహాన్ని బండిపై పెట్టి చాటింపు వేసుకుంటూ తీసుకువెళ్లారు. ఆ వింత పూర్తిగా చూసి వచ్చేసరికి ఆలస్యం అయింది" అని ఆగాడు దేవభట్టు. "బంగారు విగ్రహాన్ని ఊరేగిస్తూ చాటింపు వేశారా.. ఏమని?!" ఆసక్తికొద్దీ అడిగింది ఇల్లాలు. అందుకు దేవశర్మ.. "ఆ సంగతి చెప్పాలంటే నీకు మొదటినుంచి కథంతా వివరంగా చెప్పాలి" అంటూ చెప్పడం మొదలు పెట్టాడు. అక్కడికి కొద్దిదూరంలో రత్నకూటమనే నగరం ఉంది. దానిని చంద్రావలోకుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయనకు అనేకమంది భార్యలున్నారు. కానీ, వాళ్లలో ఏ ఒక్కరూ ఆయన మనసును గెలుచుకోలేదు. దాంతో చింతాక్రాంతుడై ఉన్న రాజు ఒకరోజు వేటకు వెళ్లారు. అడవి పందిని వేటాడుతూ దారితప్పి తన సైన్యం నుంచి దూరంగా విడిపోయాడు. ఆ కారడవిలో ఒక సుందర తటాకం ఒడ్డున వనకన్యలాంటి ఒక సుందరీమణిని చూశాడు. ఆమె దేవలోక అప్సరస అయిన మేనక కూతురు. పేరు ఇందీవరప్రభ. ఆమెను చూడగానే చంద్రావలోకుడు ప్రేమలో పడ్డాడు. కానీ, ఆమె అభ్యంతరం చెప్పింది. తన పెంపుడు తండ్రి అయిన దేవవ్రతుని అనుమతి లేనిదే పెళ్లాడలేనని చెప్పింది. అప్పుడు చంద్రావలోకుడు ఆ సిద్ధుణ్ని వెతుక్కుంటూ వెళ్లాడు. రాజులోని వినయగుణాన్ని చూసి, సిద్ధుడు మెచ్చుకున్నాడు. "రాజా! క్షత్రియులకు ఆయుధం పట్టడం ధర్మమే! కానీ వాటితో మూగజీవాలను హింసించకూడదు. ఇకనుంచి వేటాడటాన్ని విడిచిపెట్టు" అన్నాడు సిద్ధుడు. రాజు అందుకు అంగీకరించాడు. సిద్ధుడు ఏం కావాలో కోరుకోమనగా, ఇందీవర ప్రభను కోరుకున్నాడు రాజు. అలా వాళ్లిద్దరికీ పాణిగ్రహణం జరిగింది. కొత్తభార్యతో కలిసి రాజధానికి తిరిగివస్తూ చంద్రావలోకుడు అడవిమార్గంలోని ఓ మర్రిచెట్టుకింద తన తొలిరేయిని గడిపాడు. ఆ మర్రిచెట్టు జ్వాలాముఖుడనే బ్రహ్మరాక్షసుడిది. రాత్రంతా ఎక్కడెక్కడో సంచరించి, తెల్లవారబోతున్నదనగా తన నివాసానికి చేరుకున్న జ్వాలాముఖుడు.. ఆ జంటను చూసి ఆగ్రహోదగ్రుడయ్యాడు. "ఎవడురా నువ్వు? నా చెట్టుకిందికి రావడానికి దేవతలు సైతం భయపడతారు. అటువంటి చోటికి నువ్వు రావడమే కాకుండా, స్త్రీతో రమించి నా ప్రదేశాన్ని అపవిత్రం చేశావు. ఇప్పుడే నిన్ను కబళిస్తాను" అని హుంకరిస్తూ ముందుకు రాబోయాడు. చంద్రావలోకుడు గజగజ వణుకుతూ.. "మహాత్మా! నీ ఇంటికి అతిథులుగా వచ్చినవారిని నువ్వే భక్షించడం ధర్మం కాదు. నేను నీ శరణుజొచ్చుతున్నాను. నన్ను రక్షించు" అని వేడుకున్నాడు. దాంతో బ్రహ్మరాక్షసుడి మనసు కరిగింది. "సరే.. నిన్ను విడిచిపెట్టేస్తాను. కానీ, ఒక పక్షం రోజులలోపు నాకో పదహారేళ్ల బ్రాహ్మణ కుమారుణ్ని బలిగా సమర్పించాలి. అతడి కాళ్లను తల్లి, చేతులను తండ్రి పట్టుకుని ఉండగా నువ్వు నీ కత్తితో తల నరికి నాకు రక్తతర్పణం చేయాలి. చెప్పిన గడువు లోపల ఈ షరతు పూర్తి చేయలేకపోయావో ఎక్కడ దాక్కున్నా నిన్ను పట్టి నీ రక్తం పీల్చి తీరుతాను" అని హెచ్చరించాడు. చంద్రావలోకుడు బతుకుజీవుడా అనుకుంటూ రాజధానికి తిరిగి వచ్చాడు. జరిగింది మంత్రులకు చెప్పాడు. "నా ప్రాణాలకోసం వేరొకరిని బలిపెట్టడమా?! అయినా కన్నకొడుకుని చంపుతుంటే దగ్గరుండి సహకరించే కఠినాత్ములు ఎక్కడైనా ఉంటారా?!" అన్నాడు చంద్రావలోకుడు విచారంగా. అందుకు మంత్రులు బాగా ఆలోచించి అతనికో ఉపాయం చెప్పారు. దానిప్రకారం చంద్రావలోకుని ఎత్తుకు సరిపడే బంగారు విగ్రహాన్ని పోతపోయించారు. దాని చేతిలో ఒక దానపత్రాన్ని ఉంచారు. 'బ్రహ్మరాక్షసునికి ఎవరైతే తమ కుమారుణ్ని బలివ్వడానికి సహకరిస్తారో, వారికి ఆ బంగారు విగ్రహం కానుకగా ఇవ్వబడుతుంది' అని అందులో రాసి ఉంచారు. అని కథంతా చెప్పిన తరువాత.. "ఈవేళ ఆ విగ్రహం మన ఊరు వచ్చింది. దాన్ని చూస్తే నాకో మంచి ఊహ తోచింది. మనింట్లో పనికిమాలిన వాడొకడున్నాడు కదా! వాణ్ని బలిచ్చి, బంగారు విగ్రహం పొందితే మన దరిద్రం అంతా వదిలిపోతుంది" అన్నాడు దేవభట్టు.

"ఎవరా పనికిమాలినవాడు?!" అని అడిగిందామె.

"ఇంకెవరూ.. గుణసాగరుడే!" అన్నాడు దేవభట్టు.

ఆ మాట వింటూనే అరుగుమీద విజయభాస్కరునితోపాటు కూర్చుని అంతసేపూ తల్లిదండ్రుల మాటలు వింటున్న గుణసాగరుని గుండెలు అదిరిపోయాయి.

## శెంబు లింగాన్ని శెంబు ఏదిరా అని అడిగితే దాచిపెట్టిన బంగారాన్ని దొంగోల్లకు సూపెట్టిండు



ఎన్కట ఒక ఊర్లె శెంబులింగం అనే ఎడ్డోడు ఉంటుండె. ఆనికేం దెల్వది. అంత పిసపిస.. నసనస. ఊర్లె అందరికి ఆడు టైంపాస్. ఈళ్ల ఊరు అడివికి పక్కన్నే ఉంటుండె.

ఎప్పటికి దొంగల భయం ఉంటుండె. అట్లనే ఒకపారి బందిపోటోల్లు ఊరు మీద వడుతండ్లని మత్లావు దెలిశింది. ఊరోల్లంత ఆల్లతాన ఉన్న బంగారం, నగలు, నాణాలు అన్ని ముల్లెలు గట్టి సావిడి కాడున్న గడ్డివాము కింద పొక్క దవ్వి అండ్ల దాశివెట్టిండ్లు. ఓనాడు రాత్రి అనుకున్నట్టె దొంగల గుంపచ్చి ఊరుమీద వడ్డది. ఇల్లిల్లు దేవులాడిండ్లు. ఏద్దొరికితె అది ముల్లె గట్టుకున్నరు.

ఎవ్వల దగ్గర ఎండి బంగారం గనవడకుంటె.. ముచ్చట ముందే దెలిశిందేమోనని ఒక్కొక్కన్ని గొట్టుకుంట అడుగవట్టిండ్లు.

శెంబులింగం దగ్గరికి రాంగనే ఆడెట్లనో అనిపిచ్చిండు. ఆని పిసపిస సూపులు, బట్టలు జూశి జరంత గమ్మతి జేద్దామని.. "నీ పేరేంది?" అంట అడిగిండొకడు. ఎంటనే.. "శెంబులింగం" అంట గట్టిగ జెప్పిండు.. ఇనంగనే అందరు పుసుక్కున నవ్విండ్లు. ఇంకింత మజాక్ జేద్దామని ఇంకోడు.. "శెంబులింగం.. గిలాసలింగం ఏందిరా?! నువ్వు శెంబులింగమైతే మరి నీ శెంబు ఏదిరా?" అంట అడిగిండు.

పేరువెట్టి 'శెంబు.. గింబు' అనంగనే మనోనికి మస్తు రేషమచ్చింది. ఎంటనే.. "నా శెంబా..! అందరు ఆల్ల బంగారం ఏడ దాశిపెట్టిండ్లో నేను గూడ నా శెంబును ఆన్నే దాశివెట్టిన" అంట జెప్పిండు. అసలు ముచ్చట ఎరుకయ్యేటాలకు, దొంగలు గడ్డివామి కింద దాశివెట్టిన ముల్లేమూటా అంత సదుర్కవోయిండ్లు. ఊరోల్లంత నెత్తినోరు గొట్టుకుంట.. "ఓరి పిసోడా! నువ్వు జెయ్యవట్టే మా ముల్లెలన్ని వోయినయ్" అంట తిట్టవట్టిండ్లు. మనోడు తక్వ తిన్నడా.. "మీ ముల్లెలే వేయినట్టు ఏడుత్తాండ్లు.. నా శెంబు గూడ వోయింది" అంట లబోదిబోమన్నడు.

## బాబోయ్.. బొంబాయి టైలర్!



మా పాతింటి నుంచి ఊరి పెద్ద చెరువుకు వెళ్లే దారిలో వరమ్మ ఇల్లు ఉండేది. వరమ్మ నడివయసు దాటిన ఇల్లాలు. ఎవరి కులం ఏమిటో తెలుసుకోవాలన్న ఆసక్తీ, తెలుసుకునేనైపుణ్యమూ మాకు అప్పటికీ, ఇప్పటికీ లేవు.

అప్పట్లో ఎవరినైనా కులం పేరుతోనే గుర్తించేవారు, పిలిచేవారు. అదికూడా వాళ్ల వృత్తిని బట్టే ఉండేదనుకుంటా. ఉదాహరణకు అవుసలోళ్లు, శాలోళ్లు, చాకలోళ్లు, కుమ్మరోళ్లు, కమ్మరోళ్లు, వడ్లోళ్లు, కోమట్లు, బామండ్లు.. ఇలా బాహాటంగానే మాట్లాడుకునేవారు. మా ఇంటికి కూడా.. 'గా కర్ణాల ఇంటికి బొయ్యి కల్యమాకు అడుక్కరాపో!' అనో.. 'సల్ల పొయ్యిమను పో!' అనో తమ పిల్లల్ని పంపేవారు. ఆ విధంగానే వరమ్మను ఎప్పుడూ మేర వరమ్మ అనేవాళ్లందరూ. వరమ్మ వాళ్లింట్లో ఓ పాత కుట్టుమిషిన్ ఉండేది. దాని ముందు ఓ చెక్క స్టూల్ మీద కూర్చుని బట్టలు కుడుతూ ఉండేది. పాత తెలుపు – నలుపు సినిమాల్లో తల్లులందరూ అలా కుట్టుమిషిన్లు తొక్కి.. బట్టలు కుట్టి.. తమ కొడుకుల్ని డాక్టర్ లేదా ఐఏఎస్ చదివించడమూ, కూతుళ్ల పెళ్లి చేయడమూ చూశాను. కొన్నిసార్లయితే చెట్టంత కొడుకు వచ్చి.. 'అమ్మా! నేను బియ్యే ప్యాసయ్యానమ్మా!' అని తల్లి నోట్లో స్వీట్ పెట్టబోతుంటే ఆ తల్లి వద్దని గుక్కెడు రక్తం కక్కుకుని చనిపోవడం.. 'ఎంత పని చేశావమ్మా!' అంటూ ఆ కొడుకు నోట్లో పిడికిలి కుక్కుకుని ఏడవడం కూడా చూశాను. ఆ చివరి విషయం నాకు నచ్చకపోయినా.. కుట్టుమిషిన్ అంటే నాకు చాలా క్రేజ్, గౌరవం ఉండేవి. అంత గొప్పదైన ఆ మిషిన్ ఎప్పుడైనా ఓసారి తొక్కాలని అనుకునేదాన్ని. కానీ, ఆ అవకాశం దొరికేది కాదు. మా నానమ్మ ఏ టైలర్‌నీ మెచ్చేది కాదు. ఎవరు కుట్టినా ఆ బ్లౌజ్‌కి రిపేర్ ఉండాల్సిందే! కొన్నిసార్లు తనే మళ్లీ రిపేర్ చేసుకునేది. లేకపోతే వరమ్మకు ఇచ్చేది. అలా ఇచ్చినవి తీసుకురమ్మని మమ్మల్ని పంపేది.

అదేమిటో గానీ మేము ఎప్పుడు వరమ్మ ఇంటికి వెళ్లినా.. ఆ మిషిన్ రిపేర్‌లోనే ఉండేది. బెల్ట్ తెగిపోవడమో, బాబిన్‌లో దారం చిక్కుపడటమో లేదా మిషన్ హార్డ్‌గా తిరుగుతున్నదని నూనె వేసి ఉంచడమో.. జరిగేది.

"బిడ్డా! మీరెందుకు ఒచ్చిన్రు? నేను తీస్కొచ్చి ఇస్త తియ్యి" అనేది వరమ్మ.. ఒక కంటి అద్దంలోంచి చూస్తూ. ఆ రోజుల్లో దారిద్ర్యం ఏ స్థాయిలో ఉండేదో వరమ్మను చూస్తే తెలిసేది. ఆమె కళ్లద్దాల్లో ఒక అద్దమే బాగుండేది. ఇంకో అద్దం పగిలి గీతలు పడి ఉండేది. ఫ్రేమ్ కూడా ఒక పక్క మొత్తం విరిగిపోవడంతో, దానికి ఒక సన్నని పొడవాటి బట్టపేలిక కట్టి చెవి చుట్టూ చుట్టుకుని ఉండేది. "అయ్యో! గంత పాడయింది. ఇంకోటి కొనుక్కోక పోయినవా?!" అని మేము అడిగితే.. "పైసల్ గావొద్దామ్మా?!" అనేది. మేము నిస్సహాయులం అయ్యేవాళ్లం. వాళ్లది చాలా చిన్న ఇల్లు. గోడలకు దేవుళ్ల పటాలూ, క్యాలెండర్లూ, దూలాలకు ఫొటోఫ్రేములూ వేళ్లాడుతూ ఉండేవి. అందులో ఒక ఫొటో మమ్మల్ని చాలా భయపెట్టేది. అది వాళ్ల పెద్ద కూతురిది. పక్కూరి సంబంధమే అని పెళ్లి చేస్తే.. వాళ్లు చిత్రహింసలు పెట్టేవాళ్లట. చివరికి ఆమె ఉరేసుకుని చనిపోయిందట. విషాదం ఏమిటంటే.. అప్పటివరకూ ఆమె ఒక్క ఫొటో కూడా దిగలేదట. శవ పంచనామా సమయంలో వచ్చిన ఫొటోగ్రాఫర్‌ను బతిమిలాడి.. కొన్ని డబ్బులిచ్చి ఆమెది ఒక ఫొటో తీయించి ఫ్రేమ్ కట్టించి పెట్టుకున్నారట. మెడలో ఉరితాడుతో, బయటికి పొడుచుకు వచ్చిన నాలుకతో.. భయంకరంగా ఉండేది.

ఆమె రెండో కూతురు కూడా చాలామంచిది. కానీ పెళ్లయినా వీళ్లింట్లోనే ఉండేది. కుట్టు మిషిన్ మహత్యమో ఏమో గానీ.. తరువాతి ఇద్దరు మగపిల్లల్నీ, ఇద్దరు ఆడపిల్లల్నీ బాగానే చదివించింది వరమ్మ. ఆడ పిల్లలిద్దరూ గవర్నమెంట్ టీచర్లయ్యారు. మగవాళ్లలో పెద్దాయన బొంబాయి వెళ్లి టైలర్ అయ్యాడు. అప్పట్లో బాంబే టైలర్స్ అంటే చాలా క్రేజ్ ఉండేది. ఓసారి మా నాన్న మా పుట్టిన రోజుల గౌన్ల కోసం అప్పుడే కొత్తగా వస్తున్న మంచి ప్రింటెడ్ సింథటిక్ బట్ట తెచ్చాడు. ఆ టైంలో ఈ బాంబే టైలర్ ఎందుకో వచ్చాడు. "నేను బ్రహ్మాండంగా కుడతా!" అని మా అమ్మను కన్విన్స్ చేసి తీసుకెళ్లాడు. మాకు ప్రతిరోజూ ఆ ఫ్రాకులు వేసుకున్నట్టు కలలే! పొద్దున లేవగానే వాళ్లింటికి పరిగెత్తడం.. "ఇవాళ శనివారం, నిన్న అమాశ.. కొత్తబట్టలు కుట్టొద్దు" అంటూ కారణాలు చెప్పి, అతడు పని మొదలుపెట్టకపోవడం.. చూసి నిరాశపడటం జరిగేది. చివరికి అక్క పుట్టినరోజు రేపనగా మొత్తానికి రెండు గౌన్లు కుట్టి తెచ్చాడు. అవి చూసి మేము నీరుగారి పోయాం. అక్క బాగా సన్నం, పొడవు. తనకేమో గౌను పొట్టిగా కుట్టి నడుమూ, చేతులూ కూడా కరెక్టుగా సరిపడేంతగా ఇంక ఏమాత్రం పెంచడానికి వీల్లేనట్టు కుట్టాడు. నేను కొంచెం బొద్దు. నాకు సరిపడేలాగానే కుట్టి.. చేతులు మాత్రం ఒకటి పొడవూ, ఒకటి పొట్టీ.. ఇలా కుట్టాడు. ఒకరిది ఒకరం ఎక్స్ఛేంజ్ చేసుకోలేని పరిస్థితి. మేము గునుస్తుంటే అమ్మ.. "పోనీలే! నేను సరిజేస్త తియ్యండి" అని మమ్మల్ని ఓదార్చింది. అమ్మ జాకెట్లు అమ్మే చేతితో కుట్టుకునేది.

"ఇంతకూ బొంబాయిల నువ్ ఏం జేస్తవయ్యా?!" అని నాన్న అడిగితే.. "అక్కడ బట్టలు అందిస్త! మడుతబెట్త. అయిన భీ రోజు జూస్త గద! మంచిగనే కుడ్త గనీ, గీడ మా అమ్మ మిషిని మంచిగలేదు" అన్నాడట. అట్లా అయ్యింది మా బొంబాయి టైలర్ పని.

సత్యమేవ జయతే


## పురుషుల్లో లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఆకు ఇది.. కనిపిస్తే విడిచిపెట్టకండి..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
మన ఆరోగ్యానికి ఆకుకూరలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. కనుకనే వైద్యులు సైతం రోజూ ఒక ఆకుకూరను కచ్చితంగా తినాలని సూచిస్తుంటారు. ఈ క్రమంలోనే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఆకుకూరల్లో పొన్నగంటి కూర కూడా ఒకటి. ఈ ఆకుకూరలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ ఆకుకూరను తింటే పురుషులకు ఎంతగానో మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. పొన్నగంటి ఆకులో విటమిన్లు బి6, సి, విటమిన్ ఎ తోపాటు రైబో ఫ్లేవిన్, ఫోలేట్, మెగ్నిషియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.

రోగ నిరోధక శక్తికి..

పొన్నగంటి ఆకులను తింటే శరీర రోగనిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే ఈ ఆకు కూరను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. బ్రాంకైటిస్, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు ఈ ఆకులను తింటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా పొన్నగంటి ఆకుల రసంలో తేనె కలిపి తీసుకుంటే ఆయా శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎముకల పెరుగుదలకు కూడా ఈ ఆకుకూర ఎంతగానో దోహదం చేస్తుంది. ఈ ఆకుల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులు ఉన్నవారు ఈ ఆకులను తింటే ఎంతో మేలు జరుగుతుంది.

పురుషుల లైంగిక శక్తికి..

పొన్నగంటి ఆకులను తింటే శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వు కరుగుతుంది. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి ఈ ఆకులకు ఉంటుంది. పొన్నగంటి ఆకులను తరచూ తింటుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. అలాగే ఈ ఆకులను తినడం వల్ల పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. పురుషులకు కావల్సినంత శక్తిని అందించడంలో ఈ ఆకులు ఎంతో పనిచేస్తాయి. పొన్నగంటి కూరను పురుషులు తరచూ తింటుంటే లైంగి సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. అలాగే పురుషుల్లో ఏర్పడే జీవక్రియా లోపాలు కూడా సవరించబడతాయి. దీంతో మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు.

బరువు తగ్గేందుకు, పెరిగేందుకు..

పొన్నగంటి ఆకు సన్నగా ఉండే వారిని లావుగా చేస్తుంది. లావుగా ఉండే వారు బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. ఈ ఆకులను నేరుగా తింటే బరువును తగ్గించుకోవచ్చు. అదే నెయ్యి, కందిపప్పుతో కలిపి తింటే బరువు పెరుగుతారు. ఇలా రెండు రకాలుగా ఈ ఆకులు పనిచేస్తాయి. శరీరంలోని కొవ్వును ఈ ఆకులు నియంత్రిస్తాయి. పొన్నగంటి ఆకులను తినడం వల్ల దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. కంటి కలకలు, కురుపులతో బాధపడేవారు ఈ ఆకులను బాగా కడిగి కళ్ల మీద పెట్టుకుంటే ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా పొన్నగంటి ఆకులతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## ఉలవలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా..? తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
ప్రాచీన కాలం నుంచి ఉలవలను మనం ఆహారంగా ఉపయోగిస్తున్నాం. ఉత్తర భారత దేశంలోనూ చాలా మంది ఉలవలను తింటుంటారు. దీంతో పలు రకాల వంటకాలను చేయవచ్చు. ఉలవలతో చేసే చారు ఎంతో రుచిగా ఉంటుంది. ఉలవల్లో ప్రోటీన్లు, ఐరన్, కార్బొహైడ్రేట్లు, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఉలవలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి దయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. షుగర్ ఉన్నవారికి ఉలవలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఉలవలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడి బీపీ కూడా తగ్గుతుంది.

మూత్రాశయ సమస్యలకు..

ఉలవలు మనకు పలు రకాల రంగుల్లో లభిస్తాయి. అయితే ఎరుపు రంగులో ఉండే ఉలవలను చాలా మంది వాడుతుంటారు. నవ ధాన్యాల్లో ఉలవలు కూడా ఒకటిగా పేరుగాంచాయి. ఉలవలతో కషాయం లేదా చారు చేసి తాగుతుంటే మూల వ్యాధి తగ్గుతుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. శరీరంలో ఉన్న కఫం అంతా కరిగిపోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి హితకరంగా ఉంటుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. స్త్రీలకు నెలసరి సక్రమంగా వస్తుంది. ఆ సమయంలో వచ్చే నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఉలవలతో నీళ్లను లేదా చారును తయారు చేసి తింటుంటే గాల్ స్టోన్స్, కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. ఇవి ఆకలిని పుట్టిస్తాయి. అజీర్తి సమస్యను తగ్గిస్తాయి.

కంటి చూపు పెరుగుతుంది..

ఉలవలను తింటుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల సమస్యలు ఉండవు. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఉలవల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక ఎదిగే పిల్లలకు ఇవి చక్కని ఆహారంగా పనిచేస్తాయి. ఉలవల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. రక్తం తయారయ్యేలా చేస్తుంది. ఉలవల్లో మాలిబ్డినం అనే ఖనిజం కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది రోగాల నుంచి మనల్ని రక్షిస్తుంది. ఉలవలను ఉడకబెట్టి లేదా మరిగించి నీళ్లను లేదా కషాయం వంటివి చేసుకుని తాగాల్సి ఉంటుంది. ఉలవలను పొట్టు తీయకూడదు, వేయించకూడదు. అలా చేస్తే వాటిల్లో ఉండే పోషక విలువలు నశిస్తాయి..

ఉలవలను మొలకెత్తించి తింటే వాటిల్లో ఉండే పోషకాలు గణనీయంగా పెరుగుతాయి. ఉలవలను తింటే ఆకలి పెరుగుతుంది. ఏ ఆహారం కూడా తినాలనిపించని వారు ఉలవలను తింటుంటే నాలుకకు రుచి తెలుస్తుంది. వీటిని తింటే కఫం పలుచగా మారి బయటకు వస్తుంది. దీంతో దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు, గొంతులో ఉండే కఫం పోతుంది. కళ్లు నీరు కారడం తగ్గుతుంది. కళ్లలో వచ్చే పుసులు తగ్గుతాయి. మూత్రాశయంలో తయారయ్యే రాళ్లను కూడా ఉలవలు బయటకు పంపిస్తాయి. తరచూ వెక్కిళ్లు వస్తుంటే ఉలవలను తింటే తగ్గిపోతాయి. ఉలవలను తింటే మల విసర్జన సాఫీగా జరుగుతుంది. ఉలవలు సహజంగానే శరీరంలో వేడిని పుట్టిస్తాయి. కనుక వేడి శరీరం ఉన్నవారు వేసవిలో వీటిని తింటే వీటికి తోడుగా మజ్జిగను కూడా తీసుకోవాలి. దీంతో శరీరం అతి వేడి చేయకుండా ఉంటుంది.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# పొట్ట చెత్తబుట్ట కాదు







సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
మీ పొట్ట చెత్తబుట్ట కాదు. అడ్డమైన చెత్త పదార్థాలతో దాన్ని నింపేయకండి. అది ఒక దేవాలయం లాంటిది. బతుకు చక్రం నడవడానికి కావాల్సిన శక్తి అక్కడ ఉత్పత్తి అవుతుంది. ఆ రహస్యాన్ని అర్థం చేసుకోండి. దాని ప్రయోజనాలను గుర్తించండి. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేశారంటే వ్యాధులు దాడిచేస్తాయి. అప్పుడు మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుర్గతి పడుతుంది. అందుకే.. 'ఏం తింటున్నాం? ఎంత తింటున్నాం' అన్న స్పృహతో ఉండాలి. మన పెద్దలు చెప్పిన ఆహార నియమాలను పాటించాలి. పౌష్టికాహార నిపుణుల సూచనలతో ముందుకు సాగాలి. జీవిత రథయాత్ర సాఫీగా సాగిపోవడానికి అనుసరించాల్సిన ఆహార నియమాల గురించి అవగాహన ఉండాలి. దీపూ, ఎలా ఉన్నావు?"

"బానే ఉన్నాను డాక్టర్".

"నేను చెప్పినట్టు చేశావా? ఉదయం నాలుగు చపాతీలు, సాయంత్రం నాలుగు చపాతీలు తీసుకోమన్నాను. తీసుకున్నావా? అలాగే తాజా పండ్ల రసం ఒక గ్లాసు తీసుకోమన్నాను. దాంతోపాటు రోజుకు కనీసం నాలుగు లీటర్లు నీళ్లు మరిచిపోకుండా తాగమన్నాను. నేను చెప్పిన ఆరోగ్యసూత్రాలను పాటించావా?"

" ఆ.. పాటించాను డాక్టర్..".

"వారం దాటిందనుకుంటాను. నువ్వు ఏమైనా బరువు తగ్గావా?"

" లేదు డాక్టర్.."

"అదేంటి?"

"లేదు డాక్టర్. మరి కాస్త పెరిగాను. ఇప్పుడు నేను.." తను పెరిగిన బరువు గురించి చెప్పింది దీపు.

" అదెలా? చాలామందికి ఇదే సిఫారసు చేశాను. మంచి రిజల్ట్‌తో తిరిగి వచ్చారు. ఇంతకూ నేను చెప్పిన ప్రణాళికను అమలుచేశావా?"

"ఆ డాక్టర్%ఔ% ఉదయం నాలుగు చపాతీలు, రాత్రి నాలుగు చపాతీలు తీసుకోమన్నారు. దానితో లంచ్‌కి ముందు ఒకసారి, డిన్నర్ తర్వాత ఇంకోసారి తీసుకున్నాను. స్విగ్గీలో ఆర్డర్ పెట్టాను. టైమ్‌కి వచ్చేసేవి".

ఈ మాటలకు స్పృహ తప్పి పడిపోవటం డాక్టర్ వంతయ్యింది.

ఇది సరదాకు అల్లిన కథయినా చాలామంది వ్యక్తులు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. తగిన ఆహార నియమాలను పాటించటం లేదు. శరీరాన్ని క్రమబద్ధంగా ఉంచుకోవటం లేదు. డైటింగ్‌లు, ఉపవాసాలు అంటున్నారు. అవైనా సరిగ్గా చేస్తున్నారా అంటే సంతృప్తికరమైన సమాధానం కనిపించదు.

ప్రజలు తమ వ్యక్తిగత అభిరుచుల మేరకు వివిధ ఆహారాలను ఇష్టపడతారు. కొంతమంది రోజువారీ ఆహారాన్ని ఎక్కువ తీసుకుంటే, మరికొంతమంది ఆహారం తక్కువ తీసుకుని చిరుతిళ్లు ఎక్కువ తింటారు. బరువు పెరిగిపోతామన్న భయంతో ముద్ద ముద్ద లెక్కపెట్టుకుని తినే వాళ్లూ ఉంటారు. కొంతమంది గిర్నీలో మాదిరిగా నోట్లో ఏదో ఒకటి వేసుకుని ఎప్పుడూ నములుతూ కనిపిస్తారు. తినే పదార్థం ఏమిటనే అంశంపైన వాళ్లకు పెద్దగా పట్టింపు ఉండదు.

కానీ, ఎవరైనా తాము తినే పదార్థాన్ని ఎంచుకోవటంలోనూ, దాన్ని సరిగ్గా తినటంలోనూ ఓ పద్ధతిని, మర్యాదని పాటిస్తే ఆరోగ్యానికి పూచీ లభిస్తుంది.

ఎంత తింటున్నామనే కంటే ఏం తింటున్నామనేది ముఖ్యం. ఇది నిపుణులు మనకు చేస్తున్న సూచన కాదు. హెచ్చరిక! కొంతమంది జీవించటానికి తింటే, తినటం కోసమే జీవించే వాళ్లు ఉన్నారు. కొంతమంది ఏది తిన్నా బాగా ఇష్టంగా తింటారు. దాంతో అది వారికి బాగా వంటపడుతుంది. రకరకాల హోటళ్లు, రెస్టారెంట్‌లతో మార్కెట్లో కొత్త కొత్త రుచులు ప్రవేశిస్తున్నాయి. ఇందులో ఆరోగ్యానికి మేలుచేసే వాటికంటే రకరకాల మసాలాలతో కూడి ఆరోగ్యానికి చేటు చేసేవే ఎక్కువ. ఈ మధ్య కాలంలో యూట్యూబర్లు రకరకాల ఆహార పదార్థాలపై విశ్లేషణలు చేస్తూ ప్రజల జిహ్వాకు సవాలు విసురుతున్నారు.

చిన్న చిన్న భోజనాలు

శరీరం సమతుల్యంగా ఉండటానికి అందులో కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు, మినరల్స్, లవణాలు, విటమిన్లు అనే ఐదు భాగాలు సరైన మొత్తంలో ఉండాలి. ఒక వ్యక్తి ఎంత ఆహారం తీసుకోవాలనేది ఆ వ్యక్తి బరువు, ఎత్తు, జెండర్, అతను చేసే పనిపైన ఆధారపడి ఉంటుంది. శారీరక శ్రమ చేసేవాళ్లు కొంచెం అధికంగా ఆహారం తీసుకుంటారు. సాధారణమైన అంచనాల ప్రకారం రోజూ పురుషులు 2,500 క్యాలరీలు, స్త్రీలు 2,000 క్యాలరీలు, పిల్లలు 1200 నుంచి 1400 క్యాలరీల ఆహారం తీసుకోవాలి. ఒకేసారి భారీగా తినటం కంటే చిన్న చిన్న భోజనాలు రోజులో ఎక్కువసార్లు తినటం వల్ల శరీరంలో కొవ్వు పెరగకుండా ఉంటుంది. అలాగే మధ్యాహ్నం, రాత్రి భోజనాల మధ్య ఆరుగంటల విరామం ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయటం వల్ల ఆహారం జీర్ణం కావటానికి తగినంత సమయం దొరుకుతుంది.

సంప్రదాయ విధానాలు

గతంలో ఆహారం తినటానికి అరటి ఆకులను, తామర ఆకులను, మోదుగు ఆకులను వాడేవాళ్లు. ఈ ఆకుల్లో తినటం వల్ల అవి పరోక్షంగా లాలాజాలాన్ని ఉత్పత్తి చేసేవి. ఫలితంగా జీర్ణక్రియ వృద్ధి అయ్యేది. అలాగే ఇప్పటి మాదిరిగా డైనింగ్ టేబుల్ మీద కూర్చుని భోజనం చేయటం ఉండేది కాదు. అందరూ హాయిగా నేల మీద కూర్చుని భోజనం చేసేవాళ్లు. దీనివల్ల పొట్టలో మూడింట రెండు వంతుల భాగం వంగుతుంది. ఫలితంగా మన ఉదరం నాలుగు లీటర్ల నీటిని తనలో ఇముడ్చుకోగలుగుతుంది. ఉష్ణగతికశాస్త్రం.. అంటే లా ఆఫ్ థెర్మోడైనమిక్స్ ఇక్కడ పనిచేస్తుంది. అది అద్భుతాలను చేస్తుంది. దానివల్ల కొవ్వు దూరమవుతుంది. ఊబకాయం తగ్గుతుంది. కాబట్టి, పద్మాసనం వేసుకుని భోజనం చేయాలి.

ఏడు తెల్లటి పదార్థాలకు దూరం

రకరకాల కాయగూరలతో ఆహారాన్ని రంగుల మయంగా చేసుకోవాలి. అన్నట్టు ఏడు రకాలైన తెల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మనం దూరం పెట్టాల్సిన ఆ ఏడు తెల్లటి పదార్థాలు ఏవంటే.. చక్కెర, ఉప్పు, పాస్తా, మైదా, చక్కెరలు జోడించిన పాల పదార్థాలు, బాగా మరపట్టిన బియ్యం, ఆలుగడ్డ చిప్స్. ప్రముఖ క్రీడాకారులు, సినిమా నటులు, ఇతర సెలెబ్రిటీలు ఎక్కువ కార్బొహైడ్రేట్లు కలిగిన పాలిష్డ్ బియ్యానికి దూరంగా ఉంటారు. ఉదాహరణకు ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఎక్కువగా కూరగాయలు, కినోవా, పాలకూర ఉన్న ఆహారం తింటాడు. ఉడికించి, ఆవిరిలో వండిన మిరియాలపొడి, ఉప్పు, నిమ్మరసంతో కూడిన ఆహారం ఎక్కువగా తింటాడు.

మొలకలు మంచివేనా?

గోధుమలు, మక్కజొన్న, రాగి, ఇతర రకాల పప్పులు, తృణధాన్యాలు, బార్లీ, పెసర, శనగ, పల్లీ, బటానీ, సోయాబీన్ వంటి వాటిని మొలకలుగా ఉపయోగించుకోవచ్చు. ఆల్ఫాల్ఫాను మొలకలన్నిటిలో రారాజుగా చెప్పుకోవచ్చు. ఇందులో అత్యధికస్థాయిలో ఖనిజాలు, ఎ, బి, సి, ఇ, కె విటమిన్లు, అమైనో ఆమ్లాలు ఉంటాయి. మొలకలు తయారు చేసుకోవడం చాలా సులువైన ప్రక్రియ. మనం ఎంచుకున్న గింజలను శుభ్రమైన నీరున్న పాత్రలో నానబెట్టాలి. తగినంత గాలి పోయే విధంగా ఏర్పాటుచేసి మూతపెట్టాలి. దాదాపు 8 నుంచి 12 గంటల తర్వాత, నీటిని మొత్తం తొలగించాలి. అంతే మొలకలు సిద్ధం. పోషక విలువలు యథాతథంగా అందాలంటే మొలకలను పచ్చిగానే తీసుకోవాలి.

రోజుల్లో కిలోలు కరుగుతాయా?

పదిహేను రోజుల్లో 2 నుంచి 5 కిలోల బరువు తగ్గే చిట్కా ఉంది. 'ఇది శాస్త్రీయమా? ఆయుర్వేదం లేదా అలోపతి వైద్యవిధానాలు సిఫారసు చేశాయా?' అనే ప్రశ్నలు తలెత్తడం సహజం. అయితే, దీని వెనక ప్రాచీన భారతీయ సంప్రదాయ రుజువులు ఉన్నాయి. కొన్ని తరాల వారు దాన్ని ఆచరించి మంచి ఫలితాలను అందుకున్నారు. అవసరమైన వాళ్లు ప్రయత్నించి చూడొచ్చు. ప్రకృతి మనకు 32 దంతాల అమరికను ఊరకే ఇవ్వలేదు. కానీ, మనం దాని ప్రయోజనాన్ని విస్మరిస్తున్నాం. జంతువులా ఆహారాన్ని గబుక్కున మింగేస్తున్నాం. దానివల్ల అది అరగటానికి ఎక్కువ శక్తిని వెచ్చిస్తున్నాం. జంతువులకు నెమరువేసుకునే వెసులుబాటు ఉంది. మనుషులకు ఆ సౌలభ్యం లేదు. కానీ ఆహారాన్ని బాగా నమిలి తింటే అది బరువు తగ్గటానికి ఉపకరించే ప్రక్రియగా మారుతుంది. మీరు నోట్లో పెట్టుకునే ప్రతి ముద్దనూ దవడలకు రెండు వైపులకీ తీసికెళ్లి 32 సార్లు నమలాలి. ఆ తర్వాతే ఆహారాన్ని ఒక్క గుటకలో మింగేయాలి
.

ఊబకాయం తగ్గించుకోవచ్చా?

మనం తినే ఆహారంపైన పరిమితి విధించుకునే సందర్భంలో మన మనసు దానికి అంగీకరించదు. అయితే, మన బుద్ధి పూర్తిగా సహకరించకపోతే మనం పనీ చేయలేం. అందుకే చాలామంది బరువు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతారు. కొన్ని సందర్భాల్లో మునుపటి కంటే ఎక్కువ కొవ్వు వాళ్లలో చేరుతుంది. అందుకే మనస్ఫూర్తిగా ఆహార నియంత్రణ పాటించటానికి సిద్ధం కావాలి. డైటింగ్ చేస్తున్న సమయంలో మనసులో ఆయా ఆహారపదార్థాల గురించిన చింతనను పక్కన పెట్టాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని గుర్తించాలి.

ఎలాంటివి తినాలి?

గతంలో అతిథులను ఇంటికి ఆహ్వానించినప్పుడు వారికి షడ్రసోపేతమైన విందు ఇచ్చామని చెప్పుకొనేవారు. అంటే, షడ్రుచులతో కూడిన భోజనం వారికి అందించారని దీని అర్థం. అసలు షడ్రుచులు అంటే ఏమిటి? తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటువు), చేదు (తిక్తం), వగరు (కషాయం). తరతరాలుగా ఆయుర్వేద నిపుణులు పోషకవిలువలను కాపాడుకునేలా ఆహారపదార్థాలను స్వీకరించాలని, జీర్ణప్రక్రియని ఉత్తేజపరిచేలా శిక్షణ ఇవ్వాలని చెబుతూ వస్తున్నారు. అందుకు వారంలో కనీసం ఒక రోజైనా మీ భోజనంలో ఈ ఆరు రుచులు ఉండేలా చూసుకోవాలి.

ఈ ఆరు రుచులు అదనంగా ఉండే వాత, కఫ, పిత్తాలను తొలగించటానికి పరిష్కారం చూపుతాయి. ప్రతి మనిషి శరీరం వాత, కఫ, పిత్తాల సమాహారం. కాబట్టి, మీ శరీర తత్త్వానికి అనుగుణంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి.

32 సార్లు నమిలితే%ఔ

%దవడలు రెండు వైపులా ఆహారాన్ని నములుతున్నప్పుడు, ఎడమ భాగం మెదడులో కుడివైపుని, కుడి భాగం మెదడులో ఎడమవైపుని చైతన్యపరుస్తాయి. అంటే.. మెదడు రెండు వైపులా చైతన్యానికి గురవుతుంది. మరే సందర్భంలోనూ ఇది సాధ్యం కాదు. 32 సార్లు నమలకుండా ఏ ఒక్క చిన్న భాగం లోపలకు వెళ్లకూడదన్న విధానం వల్ల మొత్తం ఆహారం అంతా గుజ్జు మాదిరిగా తయారవుతుంది. దానికి లాలాజలం కూడా జత కూడుతుంది. లాలాజలంలో జీర్ణశక్తిని పెంచే 'టయలిన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇలా చేయడం వల్ల మనకు తెలియకుండానే తిన్న ఆహారం 30 శాతానికి వచ్చేస్తుంది. దాంతోపాటు 200 మిల్లీ లీటర్ల లాలాజలంతో కూడి ఆహారం పొట్టలోకి వెళుతుంది. జీర్ణప్రక్రియ తేలికగా, తక్కువ శక్తితో పూర్తవుతుంది. దీనివల్ల మలబద్ధకం అన్న సమస్య ఉత్పన్నం కాదు.

మొబైళ్లు, టీవీలకు దూరంగా%ఔ

%భోజనం చేసే సమయంలో దిక్కులు చూడటం, ఇతరులతో మాట్లాడటం, చదవటం, వినటం లాంటివి చేయకూడదు. వీడియోలు, ఆడియోల ద్వారా వినోదం పొందాలని చూడొద్దు. భోజనం చేయటానికి ముందు మనసును పూర్తిగా దానిపైనే లగ్నం చేయాలి. లక్షలాది మంది తినటానికి తిండి లేక పస్తులు ఉంటున్న పరిస్థితిలో మనకు ఆహారం వండి, వడ్డించిన వ్యక్తులకు కృతజ్ఞత చూపాలి. భారతీయ సంస్కృతి కూడా 'అన్నదాతా సుఖీభవ' అని దీవిస్తుంది. అలాగే తినేటప్పుడు మంచినీళ్లు తాగే అలవాటును పూర్తిగా పక్కన పెట్టాలి. భోజనం అయ్యాక ఓ అరగంట తర్వాత నీరు సేవించండి. అప్పుడే మన శరీరం ఆహారాన్ని వేగంగా శోషించుకుంటుంది.

ఉపవాసం ప్రయోజనం

జంక్ ఫుడ్ విపరీతంగా తినడం, వేళాపాళా లేని ఆహారపు అలవాట్లు అనారోగ్య కారకాలు. వారానికి ఓసారి ఉపవాసం ఉండటం మంచిదే. అప్పుడప్పుడు కడుపును ఖాళీ చేయటానికి మన పెద్దవాళు ఉపవాసాన్ని సిఫారసు చేసేవారు. పాత రోజుల్లో చంటి పిల్లలతో ఆముదం తాగించటం ఇందులో భాగమే. ఉపవాసం పేరుతో భోజనం చేయకుండా ఇష్టమైన ఫలహారాలను దండిగా లాగించటం మంచి పద్ధతి కాదు. ఉపవాసం.. అంటే దైవానికి సమీపంగా ఉండటం. తక్కువ తిని మనసును భగవంతునిపైన లగ్నం చేయటానికి ఇదో మార్గం.

పండ్లరసాల చికిత్స

జ్యూస్ థెరపీగా పిలిచే ఈ విధానంలో వారానికి ఓసారి ఆయా వ్యక్తులకు అనుకూలంగా ఉండే విధంగా, ఆహారం స్వీకరించకుండా పొట్టకు పూర్తి విశ్రాంతి ఇవ్వాలి. అది దాని శక్తిని కోల్పోకుండా పండ్లరసాలను అందించాలి. 24 గంటల జ్యూస్ థెరపీలో, నిద్రపోయే సమయాన్ని పక్కన పెట్టి.. ప్రతి రెండు గంటలకోసారి వివిధ రకాల పండ్లరసాలను స్వీకరించాలి. ఎవరికి వారు స్వయంగా దీనిపైన నిర్ణయాలు తీసుకోవటం కాకుండా, వారివారి ఆరోగ్య పరిస్థితి ప్రకారం తగిన వైద్య సలహాలను పొందిన తర్వాతే జ్యూస్ థెరపీ ఆచరించటానికి సిద్ధం కావాలి.

పోషకాల సలాడ్

సంపూర్ణ పోషకాలతో ఉండే సలాడ్‌లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆహార నిపుణుల మాట. ఇందుకు సంబంధించిన వివరాలు మీకు ఆన్‌లైన్‌లో ఎక్కడైనా లభిస్తాయి. సలాడ్ తయారీకి అవసరమైన పదార్థాలు%ఔ% మిరియాలు, పల్లీలు, తురిమిన క్యాబేజీ ఆకులు, కొత్తిమీర, కరివేపాకు, దానిమ్మ, నిమ్మ, తేనె, ఎండుద్రాక్ష, శొంఠి, పచ్చిమిర్చి, పిస్తాపప్పు, ఖర్జూరం, తురిమిన కొబ్బరి, వాల్‌నట్, బాదం మొదలైనవి. మరో రకం సలాడ్‌కి అవసరమైన పదార్థాలు%ఔ% తాజా కీరదోసకాయ, పెద్ద ఉల్లిపాయ, పల్లీలు, మొలకెత్తిన పెసలు, శొంఠి, కాప్సికం (ఎరుపు/ఆకుపచ్చ), ఆలివ్ ఆయిల్.

తినే ఆహారాన్ని ఔషధంలా భావించాలి. సరైన పోషక విలువలతో కూడిన పదార్థాలను స్వీకరించాలి. అప్పుడే మనకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుస్థితి నుంచి బయట పడతాం. ఆ సత్యాన్ని గ్రహించి ఆహారంలో తగిన మార్పులు చేర్పులు చేసుకోవాలి.

పెద్దలు చెప్పిన ఆహార సూత్రాలు

1 సరైన సమయంలో తినాలి. ఎక్కువగా పండ్లు, తాజా కూరగాయలు తీసుకోవాలి. చిరుతిండ్లు వద్దు.

2 ఆకలి వేసినప్పుడే భోజనం చేయాలి. అలాగని తప్పనిసరి తంతుగా ఏదో మొక్కుబడిగా మెక్కకూడదు.

3 ఆహారాన్ని దుర్వినియోగం చేయొద్దు. అవసరమైన మేరకే తినాలి. అదనపు ఆహారాన్ని పొట్టలోకి నెట్టకండి.

4 వారంలో ఒక్క రోజైనా తప్పనిసరిగా ఉపవాసం ఉండాలనే నియమాన్ని ఆచరించాలి.

5 డైటింగ్‌ను పాటించాలని అనుకుంటే పౌష్టికాహార నిపుణుడిని, వైద్యుడిని సంప్రదించాలి.

6 ప్రతిరోజూ ఉదయం నిద్ర లేచిన వెంటనే కాలకృత్యాలు తీర్చుకుని అర లీటరు నీళ్లు, లేదా నిమ్మరసం కలిపిన నీటిని తాగాలి.

7 భోజనం సమయంలో మీ ఆలోచనలన్నీ తినటంపైనే కేంద్రీకరించాలి.

8 రోజూ భోజనం పూర్తయ్యాక కనీసం ఒక పండైనా తినటానికి ప్రయత్నించాలి.

9 పడుకోవటానికి కనీసం రెండు గంటల ముందే భోజనం ముగించాలి.

10 తినే సమయంలో మీ ఒత్తిళ్లను, విచారాలను దూరంగా పెట్టాలి. అవి తిండిపైన ప్రభావం చూపకూడదు.

11 రాత్రి సమయంలో మాంసాహారానికి దూరంగా ఉండాలి.

మొలకలు చేసే మేలు ఎంత?

శక్తి తగ్గుదల 5 %
కార్బొహైడ్రేట్ల తగ్గుదల 5 %
ప్రొటీన్ల పెరుగుదల 30 %
క్యాల్షియం పెరుగుదల 35%
పొటాషియం పెరుగుదల 80 %
సోడియం పెరుగుదల 700%
ఐరన్ పెరుగుదల 40%
ఫాస్ఫరస్ పెరుగుదల 55 %
విటమిన్-ఎ పెరుగుదల 300 %
థయమిన్ (విటమిన్-బి1) పెరుగుదల 200 %
రిబోఫ్లోవిన్ (విటమిన్- బి2) పెరుగుదల 500 %
నియాసిన్ (విటమిన్ -బి3) పెరుగుదల 250 %
ఎస్కార్బిక్ యాసిడ్ (విటమిన్- సి) పెరుగుదల చాలా ఎక్కువ

ఊబకాయం- శాకాహారం

ప్రపంచ చరిత్రలో ప్రసిద్ధ వ్యక్తులైన పైథాగరస్, సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్, లియానార్డో డా విన్సీ, ఐజాక్ న్యూటన్, వోల్టేర్, హెన్రీ డేవిడ్ థోరో, జార్జి బెర్నార్డ్ షా, బెంజమిన్ ఫ్రాంక్లిన్, థామస్ ఆల్వా ఎడిసన్, డాక్టర్ ఆల్బర్ట్ ష్వైట్జర్, మహాత్మాగాంధీ వీళ్లందరిలో ఉమ్మడిగా కనిపించే లక్షణం ఒకటి ఉంది. వాళ్లంతా శాకాహారులు. వాళ్లందరినీ ప్రపంచం ఆదర్శవ్యక్తులుగా కొలుస్తుంది. ఊబకాయం తగ్గాలనుకునే వారు శాకాహారం తినడం వల్ల కొంతమేరకు ప్రయోజనం పొందుతారు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## 79వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలకు సర్వం సిద్ధం..

### నేడు ఉ: 9:30 గంటలకు జాతీయ జండాను ఆవిష్కరించనున్న వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ

### పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాట్లను, సిబ్బంది పరేడ్ ప్రాక్టీస్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




సత్యమేవ జయతే -సంగారెడ్డి

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా సిబ్బంది పరేడ్ ప్రాక్టీస్ ను ఎస్పీ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరేడ్ గ్రౌండ్స్ ను జాగిలాలతో, బాంబ్ స్క్వాడ్లతో తనిఖీలు చేయిస్తూ.. అన్నిరకాల భద్రతపరమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ ప్రధాన అతిథిగా హాజరై జాతీయ జండాను ఆవిష్కరించనున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరించారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా పోలీస్..



సత్యమేవ జయతే -నల్గొండ శుక్రవారంస్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది,నార్కోటిక్ డాగ్, బాంబ్ స్క్వాడ్ ల ద్వారా జన సాంద్రత అధికంగా ఉన్న రద్దీ ప్రదేశాలైన బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, లార్జ్ లు,గవర్నమెంట్ ఆఫీసులు మరియు సినిమా థియేటర్లలో తనిఖిలు నిర్వహించి అనుమానితులని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు.జిల్లాలో ఎవరైనా అనుమానిత వ్యక్తుల తిరుగుతూ కనిపిస్తే సంబంధిత పోలీసు స్టేషన్ కి గాని డయల్ 100 కి గాని సమాచారం అందించాలనీ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో వరద పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం

### జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్



గురువారం గద్వాల పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయాన్ని, ఎర్రవల్లి కేంద్రంలోని 10వ బెటాలియన్ (ఎస్ డి ఆర్ ఎఫ్) స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కార్యకలాపాలను, విపత్తు సమయంలో వినియోగించే పరికరాలను, ఎర్రవల్లి నుండి షేక్ పల్లి మార్గంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను, తిమ్మాపూర్ గ్రామంలోని చెరువును ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మరో రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా, వెంటనే స్పందించేందుకు ఎస్డీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉండాలని సూచించారు. వరదలు లేదా ఇతర సహజ విపత్తుల సమయంలో ఎస్డీఆర్ఎఫ్ బృందం ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని,ఇది సాధారణ పోలీసు సిబ్బందితో పోలిస్తే ప్రత్యేక శిక్షణ, నైపుణ్యాలు కలిగిన దళమని ఆయన పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని ఫీల్డ్లో సమర్ధవంతంగా ఉపయోగించాలని, కొత్త పరికరాల వినియోగంతో ఆపదలో ఉన్న వారిని కాపాడాలని ఉన్నారు.

విపత్తులు సంభవించినప్పుడు ఎస్ డి ఆర్ ఎఫ్ పాత్ర నిర్ణయాత్మకమైనదని, ప్రజల ప్రాణాలతో పాటు మీ భద్రత కూడా అంతే ముఖ్యమైనదని అన్నారు. కష్టసమయంలో ప్రజలు మీపై నమ్మకం నమ్మకంతో ఉంటారని,ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కలెక్టర్ అన్నారు. జిల్లా పరిపాలన తరఫున అన్ని రకాల సహాయం అందిస్తామని హామీ ఇస్తూ,ఇది ఎస్డీఆర్ఎఫ్ తొలి బ్యాచ్ కావడంతో భవిష్యత్తు బ్యాచ్లకు ఆదర్శప్రాయులుగా నిలవాలని, మీ పనితీరు రాబోయే తరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ ప్రత్యేక శిక్షణ పొందిన బృందం కావున, శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఫీల్డ్లో సమర్థంగా వినియోగించి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పంచిందాలని సూచించారు. ప్రతి అధికారి క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ముందుండి ఆదర్శంగా నిలవాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు సేవలు అందించడం ఒక అవకాశమని, ప్రతికూల పరిస్థితులలో పని చేయాల్సినప్పుడు సమర్థవంతంగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం మంచి పరికరాలు అందించినందున వచ్చే రోజులలో విపత్తుల సంభవిస్తే సంసిద్ధంగా ఉండాలన్నారు. ఎర్రవల్లి మండలంలోని ఎర్రవల్లి నుండి షేక్ పల్లి వెళ్లే మార్గంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. తిమ్మాపూర్ గ్రామంలోని చెరువును పరిశీలించి నీరు పారే మార్గంలో అవసరమైన మరమ్మతు పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 10వ బెటాలియన్ కమాండెంట్ జయరాం, డిఎస్పీ మొగలయ్య, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి,ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్, జిల్లా అగ్నిమాపక అధికారి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి.





### -సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

### -భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు .

### మంత్రులు పొంగులేటి, తుమ్మల , సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

సత్యమేవ జయతే- సంగారెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ ... జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షాలు కురుస్తున్నాయని, గురువారం ఉదయం సగటున 3.9 ఏం .ఏం వర్షపాతం నమోదైందని మంత్రులు, సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 24 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, ముందస్తుగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల ల ప్రభుత్వ అధికారులు సిబ్బంది అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.

జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కంట్రోల్ రూమ్ గురించిన సమాచారం విస్తృతస్థాయిలో ప్రచారం చేసి ప్రజలకు ఎక్కడైనా వర్షాల కారణంగా ఇబ్బందులు సమస్యలు తలెత్తిన వెంటనే కంట్రోల్ రూమ్ 08455 276155 కు ఫోన్ చేసి చెప్తే సమస్య పరిష్కరించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ముందు జాగ్రత్తగా నారాయణఖేడ్ జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని రోడ్డు సౌకర్యం సరిగా లేని మారుమూల ప్రాంతాలకు చెందిన గర్భిణీ స్త్రీలను ముందు జాగ్రత్తగా ఆసుపత్రులకు తరలించి సాంద్ర చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ, విద్యుత్ నీటిపారుదల శాఖ వైద్య ఆరోగ్యశాఖ పోలీస్ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ పరిస్థితులు తక్షణ పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు చేపట్టడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ , సంబంధిత శాఖ ల అధికారులు పాల్గొన్నారు .

## నూతన కానిస్టేబుళ్లకు టెక్నాలజీపై శిక్షణ ముగింపు,

## ప్రశంసా పత్రాల అందజేత -కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

సత్యమేవ జయతే- కరీంనగర్

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియోగంపై దశలవారీగా శిక్షణ తరగతులునిర్వహించినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. గురువారంనాడు రెండవ బ్యాచ్ శిక్షణ ముగించినట్లు ఆయన తెలిపారు.

కమీషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు ఉపయోగించే వివిధ సాఫ్ట్వేర్లు, అప్లికేషన్లు, మరియు సాంకేతిక పరిజ్ఞానంపై ఈ శిక్షణకొనసాగిందని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, కమీషనరేట్ వ్యాప్తంగా నూతన కానిస్టేబుళ్లకు ప్రాథమిక శిక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి టెక్నాలజీపై పట్టు సాధించేలా ఈ ప్రత్యేక శిక్షణ అందించామని చెప్పారు.

ఈ శిక్షణలో భాగంగా, పిటిషన్ డ్రాఫ్టింగ్ నుండి ఛార్జిషీట్ దాఖలు వరకు గల విధానాలు, సీసీటీఎన్ఎస్ - 2.0 2.0), పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ ) లో ఈ-సమన్ల ( జారీ మరియు అమలు, టీఎస్-కాప్ హెచ్ఆర్ఎంఎస్ఈ-సాక్ష్య టెక్ డాటం (టెక్ డాటుమ్), ఐరాడ్ దర్పణ్ సీఈఐఆర్ (ఐఆర్ఎడి దర్పన్ సీఈఐ ఆర్), సైబర్ క్రైమ్లో ఆర్థిక మరియు ఆర్థికేతర నేరాల గురించి, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్వేర్ మరియు అప్లికేషన్లపై సమగ్ర శిక్షణ




ఉంటుందని ఆయన వివరించారు.

నేరాల ఛేదనలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీలు జి. విజయ కుమార్, వేణుగోపాల్, ఇన్స్పెక్టర్ తిరుపతి, సరిలాల్ , శ్రీనివాస్ , వెంకటేష్ ,శ్రీనివాస్ ,తిరుమల్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## గోల్డెన్ న్యూస్.. చౌక.. చౌక.! బంగారం కొనాల్సిన టైం వచ్చేసింది.. తులం ఎంతంటే.?



చౌక.. చౌక.. గోల్డ్ రేట్స్ నేలచూపులు చూస్తున్నాయ్. గడిచిన నాలుగు రోజుల్లో భారీగా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల బట్టి.. సుమారు రూ. 18 వేల మేరకు గోల్డ్ రేట్ తగ్గింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓసారి లుక్కేయండి.

%గోల్డ్ లవర్స్కి.. మరీ ముఖ్యంగా మహిళలకు ఎగిరి గంతేసే వార్త.. గత కొద్దిరోజులుగా బంగారం నేలచూపులు చూస్తోంది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు, ట్రేడ్ వార్ దాదాపుగా ముగింపునకు రావడం.. అలాగే యూఎస్ ఎకనామిక్ డేటా , ప్రొడ్యూసర్ ప్రైస్ ఇండెక్స్, ఫెడరల్ రిజర్వ్ రేట్ లాంటివి గోల్డ్ రేట్స్ను ప్రభావితం చేస్తున్నాయ్. గడిచిన నాలుగు రోజుల్లో 100 గ్రాముల ఏకంగా రూ. 18 వేల వరకు తగ్గింది. కృష్ణాష్టమి, వినాయక చవితి దగ్గర పడుతున్న తరుణంలో బంగారం కొనుగోలుదారులకు ఇది మంచి పరిణామం. ఇండిపెండెన్స్ డే సమయంలో బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతుండగా.. అటు వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గడిచిన రెండుల్లో సిల్వర్ రేట్స్ కేజీకి రూ. 1100 మేరకు పెరిగాయి. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా..దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,01,490 కాగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 93,040గా ఉంది. అటు ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,340 ఉండగా.. 22 క్యారెట్ల 10 గోల్డ్ ధర రూ. 92,890గా ఉంది. ఇక బెంగళూరు, చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,340గా.. 22 క్యారెట్ల 10 గోల్డ్ ధర రూ. 92,890గా కొనసాగుతోంది. అలాగే హైదరాబాద్లో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,01,340గా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,890గా ఉంది.

ంగారం ధరలు నేలచూపులు చూస్తుంటే.. వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కేజీపై వెండి ధర రూ. 1100 మేరకు పెరిగింది. ముంబై, ఢిల్లీ, కోల్కతా, బెంగళూరులో కేజీ వెండి ధర రూ. 1,16,100గా ఉంది. అలాగే హైదరాబాద్, కేరళ, చెన్నైలో కిలో వెండి ధర రూ. 1,26,100గా కొనసాగుతోంది. కాగా, పైన పేర్కొన్న ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఎప్పటికప్పుడు లేటెస్ట్ గోల్డ్ రేట్స్ కోసం 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## మీరు వెండి ఆభరణాలు కొంటున్నారా? సెప్టెంబర్ నుంచి కొత్త రూల్!

హాల్మార్కింగ్ అనేది ఒక రకమైన ప్రభుత్వ సర్టిఫికేట్. ఇది మీ వెండి లేదా బంగారు ఆభరణాలు ఎంత స్వచ్ఛంగా ఉన్నాయో హామీ ఇస్తుంది. బంగారానికి 24, 22 క్యారెట్లు లేదా 18 క్యారెట్ల హాల్మార్క్ ఉన్నట్లే ఇప్పుడు వెండికి కూడా..బంగారం తర్వాత ఇప్పుడు ప్రభుత్వం వెండి ఆభరణాలకు కూడా హాల్మార్కింగ్ను అమలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఇది సెప్టెంబర్ 1 నుండి స్వచ్ఛందంగా అమలు కానుంది. బంగారం మాదిరిగానే ఇది 6 గ్రేడ్ల వెండి ఆభరణాలపై వర్తిస్తుంది. వెండిపై 6 అంకెల %ఎఖ×ణ% హాల్మార్కింగ్ వర్తిస్తుంది. హాల్మార్కింగ్ స్వచ్ఛతకు హామీ ఇస్తుంది. ఆభరణాలలో ఉపయోగించే వెండి ఎంత స్వచ్ఛమైనదో హాల్మార్క్ రుజువు చేస్తుంది. ఇది కస్టమర్ విశ్వాసాన్ని పెంచుతుంది. ప్రభుత్వం ఏప్రిల్ 1, 2024 నుండి బంగారం, దాని ఆభరణాలపై హాల్మార్కింగ్ను తప్పనిసరి చేసింది.రైలు ప్రయాణికులకు పెద్ద ఉపశమనం..ఈ సమయాల్లో టికెట్ చెకింగ్ ఉండదు

హాల్మార్కింగ్ అనేది ఒక రకమైన ప్రభుత్వ సర్టిఫికేట్. ఇది మీ వెండి లేదా బంగారు ఆభరణాలు ఎంత స్వచ్ఛంగా ఉన్నాయో హామీ ఇస్తుంది. బంగారానికి 24, 22 క్యారెట్లు లేదా 18 క్యారెట్ల హాల్మార్క్ ఉన్నట్లే ఇప్పుడు వెండికి కూడా ఒక ప్రత్యేక గుర్తు ఉంటుంది. ఇది దానిలోని వెండి ఎంత స్వచ్ఛంగా ఉందో తెలియజేస్తుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (%దీ×ూ%) దీనిని తనిఖీ చేస్తుంది. తద్వారా మీరు నకిలీ లేదా కల్తీ వెండి అభరణాలు, వస్తువులు పొందలేరు.

దీని వల్ల చాలా ప్రయోజనాలు:

స్వచ్ఛత హామీ: హాల్మార్కింగ్ వెండి ఎంత స్వచ్ఛమైనదో మీకు తెలియజేస్తుంది. ఏ దుకాణదారుడు మీకు కల్తీ వెండిని అమ్మలేరు.

ఆత్మవిశ్వాసం పెరుగుతుంది: మీరు ఆభరణాలు కొన్నప్పుడు మీరు మోసపోతారనే భయం మీ మనసులో ఉండదు.

మోసం ఆగుతుంది: చాలా సార్లు ప్రజలు తక్కువ ధరకు వెండిని కొనుగోలు చేస్తారు. కానీ తరువాత అందులో తక్కువ వెండి ఉందని, ఇతర లోహాలు ఎక్కువగా ఉన్నాయని తెలుసుకుంటారు. హాల్మార్కింగ్ ఈ మోసాన్ని ఆపుతుంది.

అమ్మకాల సౌలభ్యం: మీరు మీ ఆభరణాలను తరువాత అమ్మాలనుకుంటే హాల్మార్క్ చేసిన ఆభరణాలు ఎక్కువ నమ్మకాన్ని పొందుతాయి. అంటే వాటి విలువలో ఏం మారదు. మంచి ధరను పొందవచ్చు.

సెప్టెంబర్ 1 తర్వాత మీరు వెండి ఆభరణాలను కొనుగోలు చేసినప్పుడల్లా హాల్మార్క్ కోసం తనిఖీ చేయాలని గుర్తుంచుకోండి. దుకాణదారుడు హాల్మార్క్ లేదని చెబితే ఆభరణాల స్వచ్ఛతకు రుజువు కోసం అతనిని అడగండి.